teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 77 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 9 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పల్లెలో పరుగులు తీయనున్న ఆర్టీసీ విద్యుత్ బస్సులు

**తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ వేదికగా ట్వీట్**



తెలంగాణ బ్యూరో, జులై 08 (తీన్మార్ న్యూస్): వారం రోజుల్లో పల్లెలో ఆర్టీసీ విద్యుత్ బస్సులు పరుగులు తీయనున్నాయని తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టీజీఎస్ఆర్టీసీని బలోపేతం దిశగా కీలక అడుగులు వేస్తోంది. మహాలక్ష్మి పథకం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వడంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ తీవ్రంగా పెరిగింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో

## తెలంగాణలో నామినేటెడ్ కొలువుల జాతర

35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ జీవో జారీ

రెండేళ్లపాటు పదవుల్లో కొనసాగనున్న ఛైర్మన్లు

.. వివరాలు 2లో



## నీట్ పరీక్ష రద్దు పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ

నీట్ పేపర్ లీక్ అయ్యిందనేది స్పష్టమైంది : ధర్మాసనం

సమగ్ర దర్యాప్తుకు కేంద్రానికి, ఎన్టీఏకి ఆదేశాలు

.. వివరాలు 2లో



## ఇంజినీరింగ్‌లో 98వేల సీట్లు

ప్రారంభమైన ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్లు

కన్వీనర్ కోటాలో 70,307 సీట్లు అందుబాటులోకి

కొత్త సీట్లు, కన్వర్షన్‌పై ఇంకా నో క్లారిటీ

.. వివరాలు 2లో



## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై విచారణ జరిపించాలి

ప్రజల ఇండ్లను కూల గొట్టడానికి కారణాలు చెప్పాలి

ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ట్వీట్

.. వివరాలు 2లో



# డెంగ్యూ ఫికర్..!



**విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు**

ఆసుపత్రి ఎదుట క్యూ కడుతున్న జనాలు

కిటకిటలాడుతున్న సర్కార్ దవాఖానాలు

**వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రాష్ట్రంలో జ్వరాల తీవ్రత పెరిగింది. నిత్యం వందలాది రోగులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సర్కార్ దవాఖానాల్లో వార్డులు కిటకిటలాడుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల తీవ్రత పెరిగింది.**

తెలంగాణ బ్యూరో, జులై 08 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. భిన్నమైన వాతావరణ పరిస్థితి ఉండటంతో ఒక్కసారిగా రోగాలు గుప్పుమంటున్నాయి. అప్పుడప్పుడూ వర్షాలు పడటం సహా మబ్బు పట్టడం వ్యాధులకు అనుకూల పరిస్థితులుంటున్నాయి. మలేరియా, డయేరియాతో పాటు

మిగతా 2 లో

## కొత్త రేషన్ కార్డుల జారీకి "రాష్ట్ర సర్కార్" కసరత్తు

**కార్డుల జారీకి ఖరారు కానున్న విధివిధానాలు**



తెలంగాణ బ్యూరో, జులై 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఎంతోమంది ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ పథకం అమలు కావాలన్నా దానికి ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డును తీసుకుంటున్నారు. అయితే, చాలా మందికి రేషన్ కార్డులు లేవు. దీంతో కొన్ని పథకాలకు వారు దూరం అవుతున్నారు. డిసెంబర్ 28వ

మిగతా 2 లో

## స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**



**తెలంగాణ యువతను ప్రపంచంలోనే మెరుగైన నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలని సంకల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తుండగా, నైపుణ్యాభివృద్ధిలో గేమ్ ఛేంజర్ గా భావిస్తోన్న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని సీఎం అధికారులను ఆదేశించారు.**

హైదరాబాద్, జులై 08 (తీన్మార్ న్యూస్): ఐటీ కంపెనీలతో పాటు అధునాతన పరిశ్రమలన్నింటికి అందుబాటులో ఉన్నందున గచ్చిబౌలి ప్రాంతంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈఎస్‌సీఐలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను సోమవారం మధ్యాహ్నం పరిశీలించిన అనంతరం అక్కడే వివిధ రంగాలకు

మిగతా 2 లో

## జిల్లాలో పర్యటించిననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జిల్లా అభివృద్ధిపై ఉన్నతాధికారులతో సమీక్ష**



.. వివరాలు 2లో




## మున్సిపాలిటీగా "ములుగు" గ్రామపంచాయతీ

**జిల్లా కేంద్రానికి 3కి.మీలోని కొన్ని జీపీల విలీనం**

**బిల్లుకు రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం**

ములుగు, జులై 08 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు జిల్లా కేంద్రం ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి గ్రామాలతో కలిపి మున్సిపాలిటీగా మారుస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించగా ఈ మేరకు ఆదివారం రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుకు ఆమోదం తెలిపారు. ములుగు జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి ములుగు గ్రామ పంచాయతీగానే ఉంటూ వస్తుంది. ములుగు జిల్లా కేంద్రాన్ని ములుగు, బండారుపల్లి, జీవంతరావుపల్లి గ్రామ పంచాయతీలను కలుపుకొని మున్సిపాలిటీగా మార్చేందుకు

మిగతా 2 లో

## గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాలపై అభ్యర్థుల ఆరోపణలు

**ఆన్సర్ కీలో కొన్ని తప్పులు దొర్లాయని.. సరిచేయలేదని అభ్యర్థుల ఆవేదన**



హైదరాబాద్, జూలై 8 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ఆదివారం (జులై 7) విడుదలైన సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్ష ఫలితాలతోపాటు తుది ఆన్సర్ కీ ని కూడా కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీలో కొన్ని తప్పులు దొర్లాయని గ్రూప్-1 అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రాథమిక కీలో వచ్చిన ఈ తప్పులను సరిచేయకుండా వాటిని టీజీపీఎస్సీ అధికారులు అలాగే ఇచ్చినట్లు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం ఐదు తప్పులు దొర్లాయని, వాటిని టీజీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోలేదని

మిగతా 2 లో

## నల్లగొండ జిల్లాలో ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన

**సుమారు 5 కోట్ల రూ. వ్యయంతో నిర్మించనున్న సెంటర్**

**పాల్గొన్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ, జూలై 8 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్

మిగతా 2 లో

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కొనసాగుతోన్న విచారణ

**కాళేశ్వరంపై రిపోర్ట్‌ను కమిషన్‌కు అందజేసిన కాగ్**



హైదరాబాద్, జూలై 8 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. తాజాగా కాళేశ్వరంపై రిపోర్ట్‌ను కమిషన్‌కు కాగ్ అందజేసింది. ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్ ఫైనల్ రిపోర్టు ఇవ్వాలని మరోసారి కాళేశ్వరం కమిషన్ ఆదేశించింది. 14 మంది పంప్ హౌస్ ఇంజనీర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈనెల 16వ తేదీ వరకు అఫిడేవిట్లను

మిగతా 2 లో



## రాష్ట్రంలో ఈ నెల 23 వరకు వర్షాలు

**తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం**

**వెల్లడి చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

హైదరాబాద్, జూలై 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈ నెల 23 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమ, మంగళవారాల్లో భారీ

మిగతా 2 లో

# కొత్త రేషన్ కార్డుల జారీకి "రాష్ట్ర సర్కార్" కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**

తేదీ నుంచి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో రేషన్ కార్డుల కోసం కూడా చాలా మంది అప్లై చేశారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కారు కొత్త రేషన్ కార్డుల జారీపై కసరత్తు చేస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. కొత్తగా పోర్టల్ ప్రారంభించి కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం కొత్త కార్డులు త్వరలో ఇస్తామని అనౌన్స్ చేశారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో రేషన్ కార్డుల జారీకి సంబంధించి విధివిధానాలు ఖరారు చేయనున్నారు.

10లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులున్నాయి. వీటిలో 55 లక్షలు కేంద్ర ప్రభుత్వం జారీచేసినవి. రాష్ట్ర ప్రభుత్వ కార్డులు 35 లక్షలు. కొత్త కార్డుల కోసం పోర్టల్ ఓపెన్ చేస్తే మరో 10 లక్షల కుటుంబాల నుంచి దరఖాస్తులు వస్తాయని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో బీపీఎల్ కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాష్ట్ర సర్కారు కోటాలో ఉన్న రేషన్ కార్డులు సెంట్రల్ కోటాలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసింది. కానీ కేంద్రం నుంచి ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదు. దీనిపై ఏం చేయాలన్న దానిపైన ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆహార భద్రత కార్డుల స్థానంలో కొత్త కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం డెసిషన్ తీసుకుంది. ఈ ప్రక్రియ కోసం అధికారికంగా ఉత్తర్వులు జారీ కానున్నాయి. కాగా, కొత్త కార్డుల మంజూరు పై కేబినెట్ భేటీలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వారం రోజుల్లో దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి లింక్ కూడా 'మీసేవ'లో యాక్టివేట్ అవుతుందని సమాచారం.

ప్రభుత్వ పథకాల అమలుకు రేషన్ కార్డు తప్పనిసరి!

మీ-సేవ లో మెంబర్ అడిషన్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 11 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కూడా రాష్ట్ర సర్కారు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కొత్త కార్డులు ఇచ్చే సమయంలోనే మెంబర్ అడిషన్‌పై కూడా డెసిషన్ తీసుకుంటారని సమాచారం. ఈ రెండు ప్రక్రియలూ పూర్తిచేస్తే రేషన్ కార్డుల సమస్య దాదాపుగా కొలిక్కివచ్చే అవకాశాలున్నాయి. ప్రభుత్వ పథకాల అమలుకు రేషన్ కార్డు తప్పనిసరి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీంతో, రేషన్ కార్డు పొందేందుకు భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్న వేళ విధి విధానాల ఖరారు పైన ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు.

# ఇంజినీరింగ్‌లో 98వేల సీట్లు

తెలంగాణ బ్యూరో, జులై 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు సోమవారం నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ సీట్ల వివరాలను టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో 173 ఇంజినీరింగ్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 98,296 సీట్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. దీంట్లో 70,307 సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేయనున్నారు. 152 ప్రైవేటు కాలేజీల్లో 91,143 సీట్లు ఉండగా, వాటిలో కన్వీనర్ కోటాలో 63,704 సీట్లు నింపుతారు. వర్సిటీ క్యాంపస్, సర్కారు కాలేజీలు 19 ఉండగా, వాటిలో 5343 సీట్లు ఉన్నాయి. మరో రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1,260 సీట్లు ఉన్నాయని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. కాగా, ఓయూ పరిధిలోని రెండు సర్కారు కాలేజీల్లో 630, జేఎన్టీయూహెచ్ పరిధిలో 9 కాలేజీలు ఉండగా వాటిలో 3,150 సీట్లు, కేయూ పరిధిలో మూడు కాలేజీల్లో 1080 సీట్లు ఉన్నాయి. అయితే, బీటెక్ ఫస్టియర్ లో మొత్తం 45 బ్రాంచుల్లో సీట్లు భర్తీ చేస్తున్నారు. దీంట్లో అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) లో 21,599 సీట్లు ఉండగా సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్) లో 11,196, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) లో 10,398, సీఎస్ఈ డేటా సైన్స్ లో 6,516, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ లో 1,365, సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీలో1,418, ఈఈఈలో 4,202, ఐటీలో3,705, సివిల్ ఇంజినీరింగ్ లో 3,231, మెకానికల్ ఇంజినీరింగ్ లో 2,979 సీట్లు ఉన్నాయి.

ప్రారంభమైన వెబ్ ఆప్షన్లు

ఎప్ సెట్ ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైనవి. ఆదివారం రాత్రి వరకూ 91,530 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. వీరిలో ఇప్పటికే 25,041 మందికి వెరిఫికేషన్ పూర్తయింది. ఈ ప్రక్రియ పూ-ర్తయిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు పెట్టుకునేందుకు అవకాశం ఉంది. ఈనెల 13 వరకూ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు అవకాశం ఉండగా 15 వరకూ వెబ్ ఆప్షన్లకు చాన్స్ ఉంది.

కొత్త సీట్లు పెండింగ్

ఈ విద్యా సంవత్సరం ప్రైవేటు కాలేజీలు కొత్త సీట్ల కోసం పెట్టుకున్న దరఖాస్తులన్నింటినీ సర్కారు పెండింగ్‌లో పెట్టింది. ఇప్పటికే 20 వేలకు పైగా సీట్లకు ఏఐసీటీఈ పర్మిషన్ ఇచ్చింది. ఇంకో 9 వేల సీట్ల కన్వర్షన్‌కు మేనేజ్మెంట్లు సర్కారుకు అప్లై చేసుకున్నాయి. అయితే, కొత్త సీట్లపై సర్కారు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రెండో విడత కౌన్సెలింగ్ నాటికి వాటిపై నిర్ణయం తీసుకుంది. అయితే, ఫీజుల భారం సర్కారుపై పడకుండా సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో అనుమతించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# నీట్ పరీక్ష రద్దు పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ

న్యూ ఢిల్లీ, జులై 08 (తీన్మార్ న్యూస్): నీట్ పేపర్ లీక్ అయ్యిందనేది స్పష్టమైందని, అయినప్పటికీ తిరిగి పరీక్ష నిర్వహించడం అనేది చివరి ఆప్షన్‌గానే ఉండాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలన్న పిటిషన్లపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నీట్ పేపర్ లీక్ అయ్యిందనేది స్పష్టమైంది. ఇది ఒప్పుకోవాల్సిన విషయం. కానీ, ఇక్కడ ప్రశ్న ఏంటంటే ఎంత మందికి చేరింది.. ఎంత మంది ఆ లీకేజీతో లాభపడ్డారు.. ఇప్పటివరకు ఎంత మందిని గుర్తించారు.. పేపర్ లీక్‌తో ఇంకా లాభపడ్డవాళ్లు ఎవరైనా ఉన్నారా.. ఈ కేసులో ఇంకా తప్పు చేసిన వాళ్లను గుర్తించాల్సి ఉందా.. పేపర్ లీక్‌తో లాభపడిన విద్యార్థుల్ని ఎలాంటి చర్యలు తీసుకున్నారు.. ఎంత ఫలితాల్ని హోల్డ్‌లో పెట్టారు.. వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని, నివేదిక తమకు సమర్పించాలని కేంద్రాన్ని, ఎన్టీఏని ఆదేశించింది. అలాగే పేపర్ లీక్‌కు సంబంధించిన లోపాలను పసిగట్టేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది? అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. డాక్టర్లు, ఇంజినీరింగ్‌లు కావాలన్న మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన అంశంపై మేం వాదనలు వింటున్నాం. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం ఇది. అందుకే నీట్ పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉంది అని ధర్మాసనం తెలిపింది. ఈ తరుణంలో విచారణను గురువారానికి వాయిదా వేస్తూ ఆరోజు పిటిషనర్ల వాదనలు వింటామని సుప్రీం ధర్మాసనం చెప్పింది.

# మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై విచారణ జరిపించాలి

మేడ్చల్, జులై 08 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలనలో ప్రజలకు మద్దతు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా అని మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి సోమవారం కూలగొట్టించాడో, వివరణకు, సంఘటనకు ఒకసారి విచారణ చేపించండని సూచించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. రేవంత్‌కి అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోవాని సూచించారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం అని పేర్కొన్నారు. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని గుర్తుచేశారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్వోసీ జారీ చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారని, కానీ సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను సోమవారం కూలగొట్టించాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయమన్నారు. భవిష్యత్తులో తమ బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. తమ బీఆర్ఎస్ పార్టీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను మీరు వేధిస్తున్నారని, తాము ఇలా వేధించాలి అనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం. మా నాయకులను, మా మేయర్ ను, మా కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఫైర్ అయ్యారు.

# డెంగ్యూ ఫికర్..!



**మొదటి పేజీ తరువాయి**

డెంగీ వంటి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. నిత్యం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య క్రమంగా పెరుగుతోంది. వైరల్ జ్వరాల బారిన పడుతూ జనం అవస్థలకు గురవుతున్నారు.


పెరుగుతున్న డెంగీ కేసులు

నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిత్యం 2వేలకు పైగా ఓపీ నమోదవుతోంది. అందులో ఎక్కువ భాగం వైరల్ జ్వరాలే ఉంటున్నాయి. గత ఆరు నెలల్లోనే 90కి పైగా డెంగీ కేసులు నమోదయ్యాయంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వర్షాలతో డయేరియా రోగులు పెరుగుతుండగా ఈగలు, దోమల కారణంగా మిగతా వ్యాధుల వ్యాప్తి జరుగుతోంది. కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలోనూ అలాంటి పరిస్థితే నెలకొంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం :

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్న వైద్యులు జ్వరం, తదితర వ్యాధిలక్షణాలున్న చిన్నారులను బడికి పంపించొద్దని సూచిస్తున్నారు. వైద్యుల సలహా మేరకే యాంటీ బయోటిక్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. నిజామాబాద్ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో వాడిన నూనెలు, రంపపు పొట్టు వంటివి వేస్తే దోమలు, కీటకాల లార్వాను అరికట్టొచ్చని వివరిస్తున్నారు. "వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దోమకాటు వల్ల డెంగీ వచ్చే అవకాశం ఉంది. స్కూళ్లు, ఇంటి పరిసరాలలో మురికి నీటి కాలువలు, నిల్వ ఉన్న డబ్బాలు, టైర్లు, చెత్త లేకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో వాడిన నూనెలు, రంపపు పొట్టు వంటివి వేస్తే దోమలు, కీటకాల లార్వాను అరికట్టొచ్చు. వైద్యుల సలహా మేరకే యాంటీ బయోటిక్స్ తీసుకోవాలి" అని ఆర్ఎంఓ నరేంద్ర కుమార్ అన్నారు.

# స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు



**మొదటి పేజీ తరువాయి**

చెందిన పారిశ్రామిక ప్రముఖులతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం రేవంత్ చర్చలు జరిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులు అందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కచ్చితంగా లభించేలా స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ఉండాలని సూచించారు. స్కిల్ వర్సిటీ ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి అంశాలు మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని అధికారులకు చెప్పారు.

**జిల్లాలో పర్యటించిననున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధిపై ఉన్నతాధికారులతో సమీక్ష**

మహబూబ్ నగర్, జులై 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబందించిన షెడ్యూల్ కాంగ్రెస్ ఫర్ తెలంగాణ అనే ట్విట్టర్ ఖాతాలో షేర్ చేయబడింది. సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు ఉమ్మడి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తన సొంత జిల్లా అయిన పాలమూరు జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఇక్కడ ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై జిల్లా పరిధిలోని ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అయితే మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు సంబందించిన షెడ్యూల్ విడుదల.

సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరి 12.45 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటారు. అక్కడ వనమహోత్సవంలో భాగంగా ఐడీఓసీ వద్ద ప్లాంటేషన్ కార్యక్రమం అనంతరం ఉమ్మడి జిల్లా నేతలతో ముఖాముఖి కార్యక్రమం ఉండనుంది. అనంతరం 1.00 గంటలకు మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. తర్వాత 1.15 నుండి 4.45 వరకు మహబూబ్ నగర్ లోని ఐడీఓసీలో జిల్లా అదికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం జరగనుంది. దీని తర్వాత 5 గంటల నుంచి 5.45 వరకు భూత్ పూర్ రోడ్ లోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్ లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుంది. ఈ కార్యక్రమాల అనంతరం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ నుంచి తిరుగు ప్రయాణం అవ్వనున్నారు.

# తెలంగాణలో నామినేటెడ్ కొలువుల జాతర

హైదరాబాద్, జులై 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో నామినేటెడ్ కొలువుల జాతర వచ్చింది. 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జీవో రిలీజ్ చేసింది. లోక్ సభ ఎన్నికల ముందు కోడ్ కారణంగా నిలిపి వేసిన జీవోను సోమవారం రిలీజ్ చేశారు. రెండేళ్లపాటు వీరు ఈ పదవుల్లో కొనసాగనున్నారు.

కార్పొరేషన్లకు ఛైర్మన్లు

- ఎండీ రియాజ్: తెలంగాణ స్టేట్ గ్రంథాలయ పరిషద్
- పోడెం వీరయ్య: తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్
- కాల్వ సుజాత: తెలంగాణ స్టేట్ ఆర్య వైశ్య కార్పోరేషన్
- ఆర్ గురునాథ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పోరేషన్
- ఎన్ గిరిధర్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్
- జనక్ ప్రసాద్: తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజస్ అడ్వైజరీ బోర్డ్
- ఎం విజయ బాబు: తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్
- చల్లా నరసింహ రెడ్డి: తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ లిమిటెడ్
- కె. నరేందర్ రెడ్డి: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
- ఇ.వెంకట్రామి రెడ్డి: కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
- రాంరెడ్డి మల్రెడ్డి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ
- ఎం.ఏ. జబ్బార్: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్
- నాయుడు సత్యనారాయణ : తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
- అనిల్ ఎరావత్: తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ట
- నిర్మల జగ్గారెడ్డి: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ లిమిటెడ్
- ఐతా ప్రకాష్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్
- మన్నె సతీష్ కుమార్ : తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్
- ఎన్.ప్రీతమ్ : తెలంగాణ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్
- నూతి శ్రీకాంత్ : తెలంగాణ స్టేట్ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్
- బెల్లయ్య నాయక్ : తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబల్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్
- కె.తిరుపతి: తెలంగాణ స్టేట్ గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్
- జె.జైపాల్ : మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్
- పటేల్ రమేశ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్
- ఎం.ఏ.ఫహీం : తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్
- బంద్రు శోభారాణి: తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్
- ఎం.వీరయ్య: తెలంగాణ స్టేట్ వికలాంగుల కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్
- తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె.శివ సేనారెడ్డి.
- తెలంగాణ సంగీత నాట్య అకాడమీ చైర్మన్ గా అలేఖ్య పుంజల.
- తెలంగాణ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎస్. అన్వేష్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి ఛైర్మన్ గా కాసుల బాల రాజు
- తెలంగాణ రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల ఛైర్మన్ గా జంగా రాఘవరెడ్డి
- తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ గా మనాల మోహన్ రెడ్డి
- తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గా రాయల నాగేశ్వరావు రావు
- తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘ ఛైర్మన్ గా మెట్టు సాయి కుమార్

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాలపై అభ్యర్థుల ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి**

గ్రూప్ 1 అభ్యర్థులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఒకటి రెండు రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు. అయితే ఇప్పటికే కమిషన్ ఫైనల్ కీలో 2 ప్రశ్నల తొలగించింది. మరో ప్రశ్నకు రెండు ఆప్షన్లు కూడా కరెక్టుగా ఉండటంతో పరిగణనలోకి తీసుకున్నామని చెప్పింది. కాగా రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీ కోసం జూన్ 9న 31 జిల్లాల్లో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో 1:50 నిష్పత్తి ప్రకారమే అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేశారు. దీని ప్రకారం మొత్తం 28,150 మందికే మెయిన్స్ రాసే అవకాశం ఉంటుంది. అయితే ఈసారి షార్ట్‌ఫాల్ విధానం అమలు చేయడంతో మెయిన్స్‌కు హాజరయ్యేవారి సంఖ్య 31,382 మందికి పెరిగింది. అదనంగా 3,232 మందిని ఎంపిక చేయడంతో 1:57 నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్ రాసేందుకు ఎంపిక చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మెయి-న్స్‌కు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ల నెంబర్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ప్రిలిమినరీ పరీక్ష కటాఫ్ మార్కుల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్ 1 మెయిన్ పరీక్ష తేదీల్లో ఎలాంటి మార్పు ఉండబోదని, గతంలో ప్రకటించిన విధంగానే మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు పాత 10 జిల్లాల వారీగా నిర్వహిస్తామని స్పష్టం చేసింది. మెయి-న్స్ పరీక్షలకు వారం ముందు నుంచి హాల్‌టికెట్లను విడుదల చేస్తామని తెలిపింది.

# నల్లగొండ జిల్లాలో ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి**

ప్లాజా వద్ద ఏడీపీ సంస్థ ద్వారా సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడీపీ సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్‌కు పంపించేందుకు ముందుగా ట్రామా కేర్ సెంటర్‌లో చికిత్స అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల ఏడీపీ సంస్థను అభినందించారు. దీనిని త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 7న ట్రామా కేర్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఏడీపీ సంస్థను కోరారు. ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# మున్సిపాలిటీగా "ములుగు" గ్రామపంచాయతీ

**మొదటి పేజీ తరువాయి**

గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించగా శాసనసభలో పురపాలక చట్టం 2019కు సవరణ చేయడానికి ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. ములుగు జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బండారుపల్లి, జీవంతరావుపల్లి జీపీలను విలీనం చేసి మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించగా గత ప్రభుత్వ హయాంలో బిల్లును శాసనసభ, శాసనమండలిలో పాస్ చేసి గవర్నర్ ఆమోద ముద్ర కోసం పంపించగా గత గవర్నర్ పెండింగ్లో ఉంచారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్న బిల్లులకు మోక్షం లభించడంతో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ గవర్నర్ ఆమోదముద్ర లభించింది.

# రాష్ట్రంలో ఈ నెల 23 వరకు వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. సోమవారం, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, ఈ నెల 13 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం నుంచి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, జయశంకర్, ములుగు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసిందని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా భూపాలపల్లిలో 67.8 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని తెలిపింది.

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కొనసాగుతోన్న విచారణ

**మొదటి పేజీ తరువాయి**

ఫిల్ చేయాలని ఇంజనీర్లను కమిషన్ ఆదేశించింది. అలాగే పంప్ హౌస్ నిర్మించిన ఏజెన్సీ నుంచి ఇద్దరు ప్రతినిధులు కమిషన్ ముందు హాజరయ్యారు. బ్యారేజీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని అఫిడవిట్ ఫిల్ చేయాలని వారికి కాళేశ్వరం కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్టులు కూడా కమిషన్ వద్దకు చేరుకున్నాయి. అఫిడవిట్ల పరిశీలన తరువాత పలువురికి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఫస్ట్ ఫేజు విచారణను కమిషన్ పూర్తి చేసింది. కాగ్ రిపోర్ట్ పరిశీలన తరువాత స్టేట్ కాగ్ అధికారులను కమిషన్ విచారణకు పిలువనుంది.

# పల్లెలో పరుగులు తీయనున్న ఆర్టీసీ విద్యుత్ బస్సులు

**మొదటి పేజీ తరువాయి**

ఆర్టీసీ కొత్త బస్సుల సంఖ్యను పెంచింది. పెరిగిన రద్దీ దృష్ట్యా ఆర్టీసీలో నియామకాలు చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా మంజూరు అయ్యాయి. అయితే ఈ బస్సుల పెంపులో భాగంగానే తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ తొలిసారి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ఈ విద్యుత్ బస్సులను హైదరాబాద్ నగరంలోనే నడిపిన ఆర్టీసీ ఇప్పుడు పల్లెలకు సైతం తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టింది. నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రాజెక్ట్ కింద తెలంగాణ ఆర్టీసీకి 450 బస్సులు మంజూరు అయ్యాయని, దీంతో పల్లెల్లో విద్యుత్ తో నడిచే ఆర్టీసీ బస్సులు పరుగులు పెట్టనున్నాయని, వారం రోజుల్లో తొలిదశ బస్సులు ప్రారంభం అవుతాయని తెలంగాణ కాంగ్రెస్ ట్విట్టర్ వేదికగా తెలియజేశింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భారత్ లో పేదరికం తగ్గిందా....

దేశ వ్యాప్తంగా పేదరికం భారీగా తగ్గుముఖం పట్టింది. 2011-2012లో, దేశం మొత్తం జనాభాలో 21 శాతం మంది పేదరికంలో ఉన్నారు. కానీ ఇప్పుడు పేదరికం శాతం 8.5కి పడిపోయిందని అధ్యయన నివేదిక వివరించింది. ఈ గణాంకాలు భారత మానవ వనరుల అభివృద్ధి సర్వేలో వెల్లడయ్యాయి. ద్రవ్యోల్బణం సహా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని 'టెండుల్కర్ కమిటీ సూత్రాల' ఆధారంగా దారిద్ర్యరేఖను నిర్ణయించినట్లు నివేదిక వివరించింది. ఈ నివేదిక పేదరికంపై భారత ప్రభుత్వ విధానాన్ని రూపొందించడంలో, అమలు చేయడంలో గణనీయమైన కృషి చేస్తుంది. 2017లో ప్రపంచ సంస్థ అంతర్జాతీయ దారిద్ర్య రేఖను కొనుగోలు శక్తి ప్రమాణాల ఆధారంగా వి2.15కి పరిమితం చేసింది. థింక్ ట్యాంక్ ఎన్సీఏఈఆర్ (ఔఅంఇఖీ' హెడ్, ఫైనాన్స్ నిపుణుడు సోనాల్డే దేశాయ్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం కోసం నివేదికను సిద్ధం చేసింది. భారతదేశంలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని నివేదిక పేర్కొంది. 2004-2005లో 38.6 శాతం ఉన్న పేదరికం 2011-12 నాటికి 21.2 శాతానికి తగ్గింది. కోవిడ్ మహమ్మారి సవాలు విసిరినప్పటికీ 2022-2024లో ఇది 8.5 శాతానికి తగ్గుతుంది. ఆర్థిక వృద్ధి, పేదరికం తగ్గింపు వేగవంతమైన సామాజిక రక్షణ కార్యక్రమాలు అవసరమయ్యే వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఆర్థిక వృద్ధి యుగంలో అవకాశాలు పెరిగే కొద్దీ దీర్ఘకాలిక పేదరికం తగ్గవచ్చు. పేదరికంలో మగ్గుతున్న ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి ఇది యంత్రాంగాన్ని అమలు చేస్తోంది. ఫలితంగా పేదరికం గణనీయంగా తగ్గింది. ఈ మేరకు నివేదికలో పేర్కొంది. 2011-12లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 24.8గా ఉండేది. ఇప్పుడు అది 8.6కి పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో పేదరికం రేటు శాతం 13.4గా ఉంది. ఇప్పుడు 8.4కి పడిపోయిందిఎస్బీఐ ఇటీవల నిర్వహించిన సర్వేతో పోలిస్తే ఈ సర్వే గణాంకాల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. గృహ వినియోగ వ్యయ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం శాతం 7.2 శాతం, పట్టణ ప్రాంతాల్లో ఇది ఒక శాతం. 4.6 శాతంగా ఉందని ఎస్బీఐ సర్వే పేర్కొంది. గత మార్చిలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్, ఆర్థికవేత్త ఎస్ మహేంద్ర దేవ్ 2022-23లో భారతదేశ పేదరికం రేటు. 10.8కి పడిపోయిందని తెలిపారు. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం పేదరికం స్థాయి 5లోపే ఉందని తెలిపారు. ప్రభుత్వం ఆహార ధాన్యం పంపిణీకి పెద్దపీట వేస్తోంది. దీంతో పాటు రేషన్ పంపిణీ వ్యవస్థ కూడా మెరుగుపడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల కింద ప్రజలు అనేక ప్రయోజనాలు పొందుతున్నందున పేదరికం గణనీయంగా మెరుగుపడింది. ఇప్పుడు దేశ పేదరిక నిర్మూలన మరో స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక సూచిస్తోంది. సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వ విధానాలు ముందుకు సాగాలి. వ్యాధులు, వివాహాలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఇవే ప్రజలను పేదరికం వైపు నెడుతున్నాయి. మరో వైపు ళ్లుగా సేవాభావంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఎన్నికల్లో దేశ ప్రజలు చూపిన విశ్వాసం పట్ల గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశానికి సేవ చేసేవారినే ప్రజలు ఆశీర్వదించారని పునరుద్ఘాటించారు. ఎన్డీఏ పాలనను దేశ ప్రజలు మరోసారి సమర్థించారని పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్స్ అనుసరించేందుకే పరిమితం కాదని.. రాజ్యాంగం లైట్ హౌస్‌లా మార్గనిర్దేశం చేస్తుందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ భావనను విద్యా సంస్థల్లో విద్యార్థులకు చేరవేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోందన్న ప్రధాని.. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పంచ వ్యాప్తంగా చూస్తే.. 2016 ఆరంభంలో 72.5 కోట్ల మంది నిరుపేదలుగా ఉన్నారు. ప్రస్తుతం 64.34 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువున జీవిస్తున్నారు. ఇది మొత్తం ప్రపంచ జనాభాలో 8 శాతం. దారిద్ర్య నిర్మూలన లక్ష్యాన్ని నిర్దేశించిన 2016 జనవరి 1వ తేదీ నుంచి 2018 జూలై మధ్య.. ప్రపంచంలో 8.3 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారు. కానీ.. 2030 నాటికి దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలించాలంటే ఇప్పటికే 12 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడి ఉండాల్సింది. 2016 ఆరంభంలో ఉన్న 72.5 కోట్ల మంది పేదలను "దారిద్ర్యం నుంచి విముక్తి కల్పించడానికి సెకనుకు 1.5 మందిని చొప్పున పేదరికం నుంచి బయటపడేయాల్సి ఉంది. కానీ.. 1.1 మందిని మాత్రమే పేదరికం నుంచి బయటకు రప్పించగలు గుతున్నాం. ఈ వేగం మరింత నెమ్మదిస్తున్నట్లు అవగతమవుతోంది. 2020 నాటికి సెకనుకు 0.9 మందికి, 2022 నాటికి 0.5 మందికి తగ్గిపోతుందని తీరుతెన్నులు చెప్తున్నాయి" అని బ్రూకింగ్స్ వివరించింది. ఇదే తీరు కొనసాగితే.. 2030 నాటికి లక్ష్యం చేరుకోవటం సాధ్యం కాదని.. అప్పటికి ఇంకా 47.17 కోట్ల మంది (అప్పటి జనాభాలో 6 శాతం) పేదరికంలోనే ఉంటారని పేదరిక గడియారం చెప్తోంది.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**– ఆర్డీవో కు వినతి పత్రం అందించిన హుజూర్నగర్ టిఎస్జేఏ జర్నలిస్టులు**



హుజూర్నగర్, జులై 08(తీన్మార్ న్యూస్): ఎన్నో సంవత్సరాలుగా వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఉచిత సేవ అందిస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ హుజూర్నగర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అదేవిధంగా నియోజకవర్గ కమిటీ సభ్యులు ఆర్డీవోకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టె నాగరాజు యాదవ్, మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎంతోకాలంగా జర్నలిస్టులుగా కొనసాగుతున్న తమకు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇప్పించాలని ఇంకా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆదేశానుసారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్లు దేవరం రామకృష్ణారెడ్డి, బరిగెలవిజయ్ కుమార్, త్రిపురారం లక్ష్మారెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అల్వాల రవికుమార్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిలక సైదులు, ప్రధాన కార్యదర్శి పిడమర్తి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాతంగి రవి, కోశాధికారి మలోతు శంకర్ నాయక్, కమిటీ సభ్యులు పల్లె సుధాకర్, లక్కమల్ల ఉపేందర్, మీసాల వీరబాబు, బేత శివారెడ్డి, తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# అనాధ అయినా వికలాంగుడు చిన్నపంగు ఆదాం కు హెచ్ యన్ ఆర్ బ్రదర్స్ చేయూత



గరిడేపల్లి, జూలై 08(తీన్మార్ న్యూస్): అనాధ అయినా వికలాంగుడు చిన్నపంగు ఆదాం కు హెచ్ యన్ ఆర్ బ్రదర్స్ చేయూత అందించారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన ఓ వికలాంగుడూరు వికలాంగుడు చిన్న పండు ఆదాం కి తమ సొంత ఖర్చులతో గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి చార్జింగ్ రైట్ సైకిళ్లకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పాగా హెచ్ఎన్ఆర్ బ్రదర్స్ తమ సొంత ఖర్చులతో దరఖాస్తు చేయించి ప్రభుత్వం ద్వారా 60 వేల రూపాయలు విలువగల చార్జింగ్ ట్రై సైకిల్ ఇప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అనాధలకు వికలాంగులకు మాకు తోచినంత సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని మున్ముందు కూడా ఎన్నో సహాయం చేసి సమాజానికి ఒక గుర్తింపు తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి కోటయ్య, సందీప్ నాయక్, గ్రూప్ శ్రీనివాస్, వీరు నాయక్, లబ్దిదారుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

**– ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల, జులై 08(తీన్మార్ న్యూస్): దేశ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం నాడు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, రైతుల డిమాండ్స్ నెరవేర్చాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కంటి తుడుపులా మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నదని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తున్నట్లుగా నటిస్తూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారని రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని దేశవ్యాప్తంగా రైతులు అనేక ఆందోళనలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చెవికి ఎక్కడ%శీ% లేదని, వ్యవసాయాన్ని కార్పొరేటీ కరణ చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, అందుకే మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం పై రుద్దేందుకు ప్రయత్నించగా, సుమారు ఒక సంవత్సరం పైగా దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు జరిపి అనేక మంది రైతులు ప్రాణత్యాగం చేస్తే ఆనాడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్లచట్టాలని ఉపసంహరించుకున్నదని ఆయన గుర్తు చేశారు. దేశంలో నూటికి 80% పైగా ఉన్న రైతులకు న్యాయం చేయలేని వారు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు ఆత్మహత్యల పాలవుతుంటే చోద్యం చూస్తున్న వారు, రైతులను ఆదుకునేందుకు సరైన విధానం రూపొందించలేని వారు, స్వయం ప్రకటిక దేశభక్తులుగా చలామణి కావడం విడ్డూరంగా ఉన్నదని, రాజులు మారారని, రోజులు మారాయని, పాలన చేసే పార్టీలు తరచూ మారుతున్నాయని కానీ మారనిది మాత్రం రైతు ఒక్కడే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతు సంఘం నాయకులు ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, ఇంజం సైదిరెడ్డి, బానోతు రాము నాయక్, ఎస్కే సయ్యద్, యర్రమాద శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ లో గాయపడిన తిరుపతమ్మను పరామర్శ

**– రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన ఈడిగి తిరుపతమ్మ నిన్న సాయంకాలం బైక్ యాక్సిడెంట్ కు గురి అవ్వగా ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి తెలియజేశారు. చిన్నా రెడ్డి వెంటనే వనపర్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈడిగి తిరుపతమ్మను పరామర్శించారు. అక్కడ ఉన్న డాక్టర్లను ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. తిరుపతమ్మ మీరు గాయాల నుంచి త్వరగా కోలుకుంటారని, మనో ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మోజర్ల గ్రామ మాజీ సర్పంచులు ఎం.నాగరాజు, గట్టు మన్యం, పెద్దమందడి మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సీనియర్ నాయకులు ఆడెంరాములు యాదవ్, ఆడెం మల్లేష్ యాదవ్, ఎం.కురుమూర్తి యాదవ్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా వడ్డెబోయిన శ్రీధర్



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా వడ్డెబోయిన శ్రీధర్ ను నియమిస్తూ రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ రజకుల అభ్యున్నతి కోసం, రజకుల హక్కుల కోసం పోరాటం చేస్తూ హక్కులను సాధించే దిశగా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కి, రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్ కి, స్టేట్ కన్వీనర్ కొన్నె సంపత్ కి, చీఫ్ అడ్వైసర్ కోట్ల శ్రీనివాస్ కి, స్టేట్ యూత్ అధ్యక్షుడు దుబ్బాక రమేష్ కి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్లపటి జయరాం కి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంఘంలో విఓఏ గా కొనసాగించాలని



**– ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన జి.గోవర్ధన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పానుగల్ మండలం, బహుదూర్గూడెం గ్రామంలో మహిళా సంఘం లో విఓఏ గా విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ రెడ్డిని ఏపీఎం సక్రు నాయక్, సీసీ నాగరాజులు లంచం డిమాండ్ చేసి, సేరుప్ లాగిన్ లో గోవర్ధన్ పేరు తొలగించారు. ఇట్టి విషయంపై గోవర్ధన్ రెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి జరిగిన, అన్యాయాన్ని వివరించారు. వారిపై పై పూర్తిగా విచారించి కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గోవర్ధన్ కలెక్టర్ ను కోరారు.

# విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాల పంపిణిచేసిన యజ్ఞ ఫౌండేషన్



రామన్నపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం - సందేశం పుస్తకాలను పంపిణి చేశారు. స్వామి వివేకానంద ఒక మహోన్నత వ్యక్తి అని, ప్రతీ విద్యార్థి కూడా ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, దానికోసం పాటుబడాలనన్నారు. విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుంటూ దేశసేవలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈసందర్బంగా యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులకు, స్వామి వివేకానంద "జీవితం - సందేశం" సాహిత్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాలెం వెంకటేష్, యాట మహేందర్, హరినాథ్ బడుగు, ఉదయ్ కిరణ్, భూమిక నల్ల, కాకులారం రాణాప్రతాప్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# శివసేన రెడ్డి హార్దిక శుభాకాంక్షలు



**– తెలిపిన అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్.**

వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనశివసేన రెడ్డి కి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ నరేష్ కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం పత్రిక ముఖంగా హార్దిక శుభాకాంక్షలు తెలియచేశారు.

# మద్యం మత్తులో కారు నడిపిన విద్యార్థులు.

మేడ్చల్: విద్యార్దులు మద్యం మత్తులో కారు నడిపారు. అదుపు తప్పిన కారు చెట్టుకు ఢీకొంది. ఘటనలో రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధి బొగారంలో హోలీ మేరి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి రాజేందర్ మృతిచెందాడు. రాజేందర్ మద్యం మత్తులో కారు నడిపాడు. స్విఫ్ట్ డిజైర్ కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికీ గాయాలుఅయ్యాయి. కారులో ఉన్న ముగ్గురు విద్యార్థులు రాజేందర్,విశ్వ,యశ్వంత్. రాజేందర్ స్వస్థలం ధర్మపురి. రాజేందర్ ప్రస్తుతం ఘాట్ కేసర్ లోని ప్రయివేట్ హాస్టల్ లో ఉంటున్నాడు. మృతి చెందిన రాజేందర్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ హాస్పటల్ కి తరలించారు.

# తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన నేత వై.ఎస్

**– జనం మెచ్చిన నాయకుడు రాజశేఖరుడు**
**– వైఎస్ఆర్ గుండె ఎప్పుడూ పేదలు, రైతుల కోసం తడుస్తుంది**
**– నీర్నెముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్**



రామన్నపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న నేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని నీర్నెముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్ కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన సేవలు చిరస్మరణీయమని ప్రతి పేదవాడి గుండెల్లో కొలువై ఉన్న నాయకుడు తన జీవితాంతం ప్రజల సంక్షేమం కొరకై ఆలోచిస్తూ ప్రజల అభ్యున్నతికే పాటుపడి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ లాంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందేలాగా అన్ని చర్యలు తీసుకొని, పేదవాడికి కార్పొరేట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యాన్ని అందించిన మహా నేత ఆయన, ప్రతి ఇంట్లో ఒక దేవుడిగా కొలువై యున్నాడు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల సత్య ప్రకాష్, కొమ్ము శేఖర్, సుర్వి సురేష్, కోయగుర సైదులు, సుర్వి మచ్చ గిరి, సుర్వి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ 75 వ జయంతి సందర్భంగా నివాళులు

**– అర్పించిన పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు.**



వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రంలో జననేత, అపర భగీరథుడు, పేదవాని గుండె చప్పుడు తెలిసిన ప్రజానాయకుడు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి నీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, పూలు చల్లి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చంద్రుడు, సూర్యుడు వస్తారు పోతారు. ఎండాకాలం, వానకాలం, చలికాలం వస్తాయి పోతాయి రాజకీయం రంగంలో నేనున్నాను అంటూ వచ్చి సామాన్య కార్యకర్తలతో ప్రజలతో వారికి అన్ని విధాలుగా అండగా తోడుగా ఉంటూ అంచలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ప్రజా ముఖ్యమంత్రిగా ప్రజాసేవ చేశారు. పేదవాడికి రోగంవస్తే ఆరోగ్యశ్రీ కార్డు పట్టుకొని మంచి కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేపించుకునే అవకాశం కల్పించారు. రైతు సోదరులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణాలు మాఫీ చేసి వాళ్లకు అండగా నిలబడ్డారు. జలయజ్ఞం పేరుతో రైతుల పొలాలకు నీళ్లు పంపించారు. అభయ హస్తం పేరుతోపేద ప్రజలకు, మహిళలకు, వికలాంగులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే 50 లక్షల మందికి పింఛన్ ఇచ్చిన ఘనత ఆనాటి మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘనత అని చెప్పారు. ముఖ్యమంత్రి అంటే ఈ విధంగా ఉండాలి చూపించిన నాయకుడు మన వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హొదా ఉన్న ప్రజా దర్బార్ పెట్టి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న నిజమైన ప్రజా సేవకుడు. రాజశేఖర్ రెడ్డి పుణ్యాన పేద విద్యార్థులు కళాశాలలో ఫీజు రీబంబర్స్ మెంట్ సహాయంతో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా మంచి హొదాలతో లైఫ్ లో సెటిల్ కావడం జరిగిందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఓట్ బ్యాంకింగ్ స్థిరంగా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఐ.సత్య రెడ్డి, ప్రస్తుత సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గట్టు మన్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీనివాసులు, తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి, మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ వహీద్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సింగల్ విండో డైరెక్టర్ వాకిటినరేష్ కుమార్, పల్లె సత్యనారాయణ, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, కొండ రవీందర్ రెడ్డి, మణిగిల్ల సురేష్, అల్వాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లక్ష్మి కాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రఘువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**– సిఐటియు జిల్లా నాయకులు ఎస్కె.యాకూబ్**



గరిడేపల్లి, జూలై 08(తీన్మార్ న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్కె.యాకూబ్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్ లో నాగేంద్ర అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లును చెల్లించడం లేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తక్షణమే ఇచ్చిన హామీనీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న బోజన కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని సబ్సిడీతో బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేయడం హర్షనీయమని, తెలంగాణలో మాత్రం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఒక్క గుడ్డుకు ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే ఇస్తే నిత్యవసర ధరలు పెరగడం వలన ఏజెన్సీలు ఐదున్నర నుండి ఆరున్నర రూపాయల వరకు కొనాల్సి వస్తుందని, పెరిగిన రేట్లు అనుగుణంగా చార్జీలు పెంచాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్లు పరిష్కరించకపోతే సిఐటి ఆధ్వర్యంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, సైదమ్మ, నాగమణి, విజయలక్ష్మి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్**



ఆత్మకూర్, జులై 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై తప్పుడు ఆరోపణ చేస్తూ సామాజిక మాధ్యమాలలో కొందరు పనికట్టుకొని చేస్తున్న విష ప్రచారాన్ని మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంచి మనసున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వాకిటి శ్రీహరి కుల మతాల భేదం లేకుండా అందరితో కలసికట్టుగా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటాడని తెలిపారు. కొందరు మూరు?లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు ఉండకూడదని సామాజిక మాధ్యమాలలో తప్పుడు పోస్టర్లు పెడుతున్నారని వారిపై రాబోయే రోజుల్లో కఠినమైన చర్యలు చేసుకుంటామని డిమాండ్ చేశారు.



**మంత్రివర్గంలో వాకిటి శ్రీహరికి చోటు దక్కాలి**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**– బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్**



యాచారం, జూలై 08(తీన్మార్ న్యూస్): రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపు మేరకు బిజెపి యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం లో ఉన్న రెవిన్యూ అధికారులకు పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పినట్టు ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షలు రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరానికి ఖరీఫ్, రబీ కలుపుకొని రూ.15000/- వేలు రూపాయలు వెంటనే ఇవ్వాలి అన్నారు. కౌలు రైతులకు సంవత్సరానికి రూ.15000/- వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12000/- వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి. తెలంగాణలో ప్రధాన మంత్రి పంటల భీమా యోజనాను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు పత్తి రాజు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు నాయిని పాండు రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పల్లపు నరేష్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్, గుప్త లింగం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపుపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి ఉత్తర్వులు జారీచేసిన తాసిల్దార్





రాజాపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని బేగంపేట, రఘునాథపురం, వెంకటాపురం వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలింపు జోరుగా సాగుతుంది. రాత్రి పగలు, తేడా లేకుండా ఈ జోరు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు లేకపోవడంతో వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇసుక దందా సాగుతోంది. దొడ్డు ఇసుక 3000 నుండి 5000 వేల రూపాయలు, సన్న ఇసుక 5000 నుండి 7000 రూపాయలు ట్రాక్టర్ చొప్పున యదేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ దామోదర్ పోలీస్ శాఖకు ఉత్తర్వులు జారీచేసి చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇటీవల రఘునాథపురం వాగు నుండి అక్రమంగా తరలుతున్న ఇసుకను యాదగిరిగుట్ట రెవెన్యూ శివారులో పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సంఖ్య, ట్రాక్టర్ల సంఖ్య అంతకంతకు పెరిగిపోయింది. ఇసుక కోసం అనుమతులు పొందేందుకు రోజులకు రోజులు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేక కేవలం ఒక ఫోన్తో దొంగ చాటుగా ఇసుకను కొంటున్నారు. అదే మీ చాలానట్లుగా ఇతర మండలాలకు లారీల ద్వారా ప్రత్యేక డంపులు చేసి ఇసుక రవాణా చేస్తున్నరు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు రెండు,మూడు ట్రిప్పులకు అనుమతులు పొంది ఏకంగా 10 నుండి 20 ట్రిప్పులు కాలా సమయం లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అనుమతులు పొంది దీంతో వాగులలో ఒక్కొక్క చోట పది ఫీట్లకు పైగా లోతు లు ఏర్పడ్డాయి. వోల్టా చట్టం అమలుచేసి కేసులో నమోదుచేసి చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సోదరి జన్మదిన వేడుకలు చేసిన టిజెఎస్ మండల నాయకుడు కుప్పిరెడ్డి సాయి



వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి తన సోదరి అయినా కుప్పిరెడ్డి శ్రావణి రెడ్డి జన్మదిన సందర్భంగా తన సొంత గ్రామం అయిన ఆల్వాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోదరి జన్మదిన సందర్భంగా గుర్తుండాలని విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, పలుకలు, లెక్కల పుస్తకాల ను తన తల్లిదండ్రులైన కుప్పిరెడ్డి రాజవర్ధన్ రెడ్డి అరుణ చేతుల మీదగా అందరికీ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్లో విద్యార్థులు అందరిని తన సొంత వాలుగా చూసుకొని తీర్చిదిద్దాలని చెప్పి స్కూల్లో బ్లాక్ బోర్డు లు పరిస్థితి బాగాలేదు అని తెలుసుకొని త్వరలో ప్రతి క్లాస్ కి ఒక డిజిటల్ బోర్డు లు ఏర్పాటు చేసే కార్యక్రమం చేస్తానని వాళ్లకి మాట ఇచ్చారు. అలాగే అధికారులతో మాట్లాడి అంగన్వాడిలో చదువుతన విద్యార్థులకు ఆడుకోవటానికి కల సదుపాయాలను తొందర్లో నెరవేరుస్తానని తెలియజేశాడు అంగన్వాడీ టీచర్ రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రామకృష్ణ, ఆంజనేయులు, దర్గయ్య, తన సోదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పలు సమస్యలపై ప్రజావాణి లో పిర్యాదు

**– చేసిన ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మహారాజ్**




వనపర్తి ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): నాగవరం సమీపంలో గల అనూస్ ఆకాడమీ అద్దె భవనంలో కొనసాగుతూన్న పెద్దమందడి తెలంగాణ సంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ బాలికల స్కూల్ మరియు జూనియర్ కళాశాల మెయిన్ రోడ్డులో గాలి వానలకు రక్షణగా రిక్వెస్ట్ బస్ స్టాప్ నిర్మాణం ఏర్పాటు చేయాలని, అలాగే ఏర్పాటు చేసిన బస్ స్టాప్ నుండి లోపల హాస్టల్ గేటు వరకు రోడ్డుకు రెండు వైపులా స్ట్రీట్ లైట్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రజావాణిలో కలెక్టర్ ఆఫీసులో రిప్రజెంటేషన్ ఇస్తూ విజ్ఞప్తి చేశారు. అలాగే వనపర్తి జిల్లా ఎస్పీ ఆవరణ ప్రదేశంలో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సిట్టింగ్ పెడుతున్నారు మద్యం త్రాగినా తరువాత ఇష్టనుసారంగా అక్కడే ఖాళీ సిసాలు పగలగొడుతున్నారు. అధ్యాపక బృందం భయపడుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. కాబట్టి హాస్టల్ మెయిన్ రోడ్డు దగ్గర సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, రోజువారిగా పెట్రోలింగ్ చేస్తూ డ్యూటి అధికారుల సంతకాల రిజిస్టార్ పెట్టాలని ప్రజావాణి లో వనపర్తి సూపరిండెంట్ అఫ్ పోలీస్ కి వనపర్తి ధర్మ సమాజ్ పార్టీ డీఎస్పీ జిల్లా నాయకులు రిప్రజెంటేషన్ ఇస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మహారాజ్, ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్, వెంకటయ్య, కురుమన్న లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ శివారులో ఎక్సైజ్ అధికారుల దాడులు

**800 లీటర్ల షుగర్ పానకం, గుడుంబా స్వాధీనం**





పరకాల, జూలై 08 (తీన్మార్ న్యూస్): పరకాల మండలంలోని అలియాబాద్ గ్రామ శివారులో దాడులు నిర్వహించి వాడుకలో లేని డైరీ ఫామ్ లో ఒక గదిలో గుడుంబా తయారీకై నిల్వ ఉంచిన 800 లీటర్ల షుగర్ పానకం, గుడుంబా కాచే పెద్ద స్టీల్ బిందె, గ్యాస్ స్టవ్ లను స్వాధీనం చేసుకొని షుగర్ పానకంను ధ్వంసం చేయడం జరిగింది. ముద్దాయి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు సీఐ పి. తాతాజీ. ఈ దాడులలో సీఐ పి. తాతాజీ, పి. సత్తయ్య కాన్స్టేబుల్, విజయకుమార్ కాన్స్టేబుల్ లు పాల్గొన్నారు.

# పాఠశాలలో వసతులు ఏర్పాటు

**- తరగతి గదుల ప్రారంబించిన జిల్లా కలెక్టర్**
**- హనుమంతు కే.జెండగే**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఆయన భువనగిరి పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే, సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ఫౌండర్ మంచు లక్ష్మి లతో కలిసి స్మార్ట్ క్లాస్ రూమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఒక్క రోజే టీచ్ ఫర్ ఛేంజ్, క్లౌడ్ 4సి స్వచ్ఛంద సంస్థలు కలిసి 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు ప్రారంభించుకోవడం అభినందనీయమని, సమాజానికి వారు చేస్తున్న కృషి, ఇంటర్నేషనల్ స్కూల్స్ లో ఉండే డిజిటల్ ఎడ్యుకేషన్ విధానం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పరచాలనే వారి సంకల్పం, ఆశయం గొప్పదని అన్నారు. అలాగే జిల్లాలో మరో వంద స్మార్ల్ క్లాస్ రూముల ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు, బగాయత్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నందుకు చాలా సంతోషంగా వుందని అన్నారు. చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లలో చదువుకొని గొప్పవారై ఉన్నత స్థానాలు పొందిన వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల మంచి విద్య అందించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అలాగే విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు హాజరు అయ్యేలా ఆర్.టి. బస్సులు అన్ని గ్రామాలను కవర్ అయ్యే విధంగా రూట్ల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, సిఎస్ఆర్ క్రింద కంపెనీలు, దాతల సహకారం కూడా తీసుకుంటామని, దివీస్ కంపెనీ సహకారంతో 40 వాటర్





ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాత్ రూములు, కాంపౌండ్ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఉండొద్దని, అందుకోసం అందరి సహకారం తీసుకొంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎదగాలని, సమాజంలో మంచి స్థానం సంపాదించాలని అభిలషించారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా దాదాపు 90 పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూముల ఏర్పాటుతో పిల్లల భవిష్యత్ కోసం డిజిటల్ విద్య అందిస్తున్నారని, చదువును వీడియో రూపంలో అందించి సులువుగా బోధన చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సాంకేతికత నాలెడ్జ్ ముఖ్యమని, ఇలాంటి స్మార్ట్ క్లాస్ రూములు అందుకు ఉ



పయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఉచితంగా అందుబాటులోనికి తేవడం జరిగిందని తెలిపారు. సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ ఫౌండర్ మంచు లక్ష్మి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈరోజు 33 స్మార్ట్






క్లాస్ రూములు ప్రారంభించుకుంటున్నామని, బేస్ లైన్, ఎండ్ లైన్, మిడ్ లైన్ పద్ధతిలో డిజిటల్ బోధన జరుగుతుందని, స్మార్ట్ క్లాస్ రూములో స్మార్ల్ టివి, పెయింటింగ్ వర్క్స్, లోలైన్ టేబుల్స్, ఆడియో విజువల్ కరికులమ్ అందిస్తామని, ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రయివేటు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు తేడా ఉండవద్దనేది మా లక్ష్యమని, విద్యకు అధిగ ప్రాముఖ్యత ఇవ్వాలని, పిల్లలు బాగా చదివాలి పైకి రావాలని కోరారు. అలాగే యాదగిరిగుట్టలో సంస్కృత వేద పాఠశాల భవన నిర్మాణానికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. క్లౌడ్ 4%జ% స్వచ్ఛంద సంస్థ సిఇఓ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మరో వంద ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లావిద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారి నాగవర్ధన రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భారతమ్మ, టీచ్ ఫర్ ఛేంజ్ టీమ్ ఐశ్వర్య, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజపేట ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ యాదవ్



రాజాపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): రాజపేట ఎస్ఐ గా నాగుల ఉపేందర్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు 14 నెలల పాటు చక్కటి బాధ్యతలు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీపై కుషాయిగూడ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అదే పోలీస్ స్టేషన్ నుండి నాగుల ఉపేందర్ యాదవ్ రాజపేట ఎస్ఐ గా బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. సహకరించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, జర్నలిస్టులకు, సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగుల ఉపేందర్ యాదవ్ కోరారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**- నిర్వహించిన రామన్నపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

రామన్నపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహానేత వైఎస్ఆర్ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన సేవలు చిరుస్థాయి మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, మొహమ్మద్ రేహాన్, మహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేశం, రాయిని రమేష్, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, మొహమ్మద్ రిజ్వాన్, గోదా శీను, బట్టే సంతోష్ కుమార్, పల్లపు రవి, మిర్జా ఇనాయతుల, లవణం సాయి, కక్కిరేణి రవీందర్, కంచి మల్లేష, మొహమ్మద్ అజార్, మోటి మహేష్, లగ్గొని అంజన్ కుమార్, మొహమ్మద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

రాజాపేట, జులై 08(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజాపేట తహసీల్దార్ దామోదర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు మాట్లాడుతూ రైతు భరోసా రూ.15000/- అదేవిధంగా బోనస్ రూ.500 రుణమాఫీ రెండు లక్షలు ఎలాంటి షరతులు లేకుండా కౌలు రైతులకు రూ.15000, రైతు కూలీలకు 12000 పసల్ బీమా యోజన రూ.వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జన సిద్ధులు, చలమలపల్లి లక్ష్మణ్, గవ్వల సిద్దేశ్వర, సాధన బోయిన శంకర్, బూరుగు శేఖర్ రెడ్డి, శీను నాయక్, దాచేపల్లి శ్రీను, రేగొండ మాధవులు, కాకల నవీన్, ఐరేని శ్రీధర్, బిర్రు సురేష్, నాగరాజు, రైతులు,



కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**




ములుగు, జూలై 08 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరవే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జిలతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (35), ఉద్యోగాలకు సంబంధించినవి (02), పెన్షన్ లు (01),ఇతర శాఖలకు సంబంధించినవి (8), మొత్తం (46) దరఖాస్తులను స్వీకరించడం జరిగినదని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

హన్మకొండ, జూలై 08 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం పెట్టాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలో ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యల ను పరిష్కారిస్తాం అని హామీ ఇచ్చి తెలంగాణా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక విద్యారంగా సమస్యలపైన మాట్లాడకపోవడం చాలా బాధాకరం అని అన్నారు విద్యార్థి నిరుద్యోగయువతకి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అన్నారు. విద్యార్థి నిరుద్యోగ యువతకి అన్యాయం చేసిన ఏప్రభుత్వం అయినా కూలిపోవడం జరుగుతుందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థులకు నిరుద్యోగ యువత అన్యాయం చేయడంతో విద్యార్థి నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించకుంటే జిల్లాలో







పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ ఎమ్ఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ సాయి కిరణ్ వెంకటేష్ సురేష్ రవి నవ్య ప్రవళిక లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనా విభాగ లైబ్రరీకి రిటైర్డ్ ప్రొ. పుస్తకాల వితరణ

**ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొఫెసర్ పీ. శ్రీనివాసరావు**

హన్మకొండ కేయు, జూలై 08 (తీన్మార్ న్యూస్): సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగానికి ప్రభుత్వ పాలన విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గోపు సుధాకర్ విద్యార్థుల ప్రయోజనార్థం డిపార్ట్మెంట్ లైబ్రరీకి పుస్తకాలను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ గోపు సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ విశ్వవిద్యాలయ అధ్యాపకులందరు తమ విధిగా డిపార్ట్మెంట్ అభివృద్ధికి చేయూత అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం



అధ్యాపకులు, ప్రొఫెసర్. తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను,డాక్టర్ ఉమా శంకర్,డా. మోహన్,పరిశోధక విద్యార్థులు విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు

ఆత్మకూర్, జులై 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోట్లాదిమంది ప్రజలు ఇప్పటికి వైయస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తు చేసుకుంటున్నారని నేడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వైయస్సార్ పుట్టినరోజుని పండుగ దినంగా జరుపుకుంటున్నారని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం వారు చూపిన మార్గం మనకు జీవితాంతం వారు పాటించిన క్రమశిక్షణ చేసిన కఠోర శ్రమ రాజకీయాల్లో వారు చూపిన ధైర్య సాహసాలు మనకు మార్గం అన్నారు. ఈ



కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ శ్రీనివాసులు, ఆర్.పరమేష్, రహమతుల, తులసిరాజ్ యాదవ్, ప్రతాపరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎంపీటీసీ దంపతులకు సన్మానం

రాజాపేట, జూలై 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, రేణికుంట గ్రామంలో ఎంపీటీసీగా పదవి విరమణ పొందిన బొద్దుల మౌనిక నగేష్ కుమార్ ని సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని, సమస్యల పరిష్కారానికి చూపిన చొరవను కొనియాడారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ మాధవి మాట్లాడుతూ మౌనిక రాజకీయాలకు కొత్త అయినప్పటికీని ప్రతి జనరల్ బాడీ లో సమస్యలపై పోరాడుతూనే ఉండేదని ప్రతి డిపార్ట్మెంట్ లో గల సమస్యలపై వారిని నిలదీసేదని గుర్తు చేసారు. పంచాయతీ సెక్రెటరీ పవన్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని రాజకీయం చేయకుండా విలువైన సలహాలు సూచనలు చేస్తూ గ్రామాభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తి అని గ్రామ అభివృద్ధిలో భాగమై వెన్నంటే ఉన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మౌనిక మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన



గ్రామ ప్రజలకు, సహకరించిన అధికారులకు గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, ఏ ఓ మాధవి, పంచాయతీ సెక్రెటరీ బిర్రు పవన్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్ - 2024 కార్యక్రమం పోస్టర్ ను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. సరికొత్త ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తూ, ఆవిష్కర్తలను ప్రోత్సహించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, వారి వినూత్నమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించవచ్చని, వచ్చే ఆగస్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉ ంటుందన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికారపరచడంపై దృష్టి సారించి, తెలంగాణ అంతటా 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, తద్వారా గ్రామీణ ప్రజలతో అనుసంధానం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వెల్లడించారు. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తున్నారని తెలిపారు. ఇన్నోవేషన్ మిత్రాలుగా మూడు నెలల కాలానికి (జులై- సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం



దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 నెంబరుకు పంపించవచ్చని సూచించారు. దరఖాస్తులో పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు 100 పదాలకు మించకుండా ఆవిష్కరణకు సంబంధించిన వివరణ తప్పనిసరిగా పొందుపర్చాలని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ పనితీరును ప్రదర్శించే రెండు వీడియోలు, అవసరమైన ఇతర వివరాలు పంపించాలని అన్నారు. ఈ ఏడాది ఆగస్టు 3వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని, అదనపు సమాచారం కోసం సెల్ నెంబర్ 8555802433 ను సంప్రదించాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.బెంషా లోమ్, కే.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, ఇ-డిస్టిక్ మేనేజర్ సాయికుమార్, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ సుధీర్, అధికారులు పాల్గొన్నారు.

# మాయమవుతున్న చెరువులు...

హైదరాబాద్, నిత్యం హైదరాబాద్ వార్తలలో చెరువు కబ్జాలు సాధారణమైపోయాయి. ఒక్క హైదరాబాద్ నగరమే అనుకుంటే పొరపాటు తెలంగాణవ్యాప్తంగా పలు నగరాలలో ఇదే పరిస్థితి. భౌగోళికంగా తెలంగాణ ప్రాంతం ఎత్తుగా ఉండటంతో ఇక్కడ మొదటినుంచి వర్షాల మీదే ఆధారపడి జీవించేవారు. అ?ందుకే వర్షపు నీటిని ఒడిసిపట్టి ఇతరత్రా అవసరాలకు యోగ్యమయ్యేలా చెరువులను ముందు చూపుతో అప్పటి రాజులు, నవాబులు తవ్వించారని చరిత్ర చెబుతోంది. మరి అలాంటి చెరువులన్నీ ఏమైయ్యాయి. ఏటా సమృద్ధిగా వర్షాలు పడుతున్నా చెరువులు తగ్గిపోవడంతో నీటి నిల్వలు కూడా తగ్గిపోవడం ఆరంభం అయింది. దీనికంతటికీ కారణం చెరువుల కబ్జాలే కారణం.టీ.సర్కార్ వెబ్ సైట్ ప్రకారం కేవలం 19 వేల 314 చెరువులకు సంబంధించిన సమాచారమే ఉంది. రాష్ట్రంలో కాకతీయుల కాలం నుంచి నిజాం రాజుల వరకు ఉన్న సుమారు లక్షన్నర చెరువులు తమ ఉనికిని కోల్పోయి, కాంక్రీట్ భవంతుల కింద మసకబారాయి. ప్రస్తుతం రాష్ట్రంలో చెరువులు కుంటలు కలిపి 46వేల 531 మాత్రమే ఉ న్నాయి. 2015లో 46 వేల చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ.22 వేల కోట్లు కేటాయించింది. మిషన్ కాకతీయ పథకం అమలు తీరు పక్కన పెడితే ప్రభుత్వం దగ్గర ఈ చెరువుల సమాచారం ఉండే అవకాశం ఉంది. ప్రతి చెరువుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి అంచనా వేయడానికి ఈ పట్టిక ఉంటే ఉపయోగ పడుతుంది. 2021లో మీడియాలో వచ్చిన సమాచారం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీర్- ఇన్- చీఫ్, చీఫ్ ఇంజినీర్ల ప్రాదేశిక పరిధులలో ఉన్న 43,870 చెరువులలో 21,552 చెరువులు అలుగులు పారినాయి, 13,451 చెరువులు 75 శాతం నుంచి 100 శాతం వరకు నింపడమైంది. ఈ చెరువుల సమాచారం కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నట్టు మనం భావించాలి. చెరువుల సంఖ్య ఎంత అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కచ్చితమైన లెక్కలు లేవు అనేది స్పష్టం.అన్యాక్రాంతమవుతున్న చెరువుల పరిరక్షణకు ఎట్టకేలకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్ పరిధిలోని 185 చెరువుల పరిరక్షణకు ఇప్పటికే ఈవీడీఎం జవాన్లతో పహారా ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ చెరువుల పరిరక్షణ తో పాటు ఇతర సేవలను కూడా పారదర్శకతతో అందిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా ప్రయోగాత్మ కంగా తొలుత 6 చెరువుల చుట్టూ ఏర్పాటు చేసిన మొత్తం 93 సీసీ కెమెరాల పహారా సరైన ఫలితాలి స్తుండటంతో మిగిలిన మొత్తం చెరువుల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. పైగా వచ్చేవి చెరువు లతో ముడిపడిన ఫండుగలు. వాటిలో ప్రధానమైనవి బోనాలు, వినాయక చవితి, బతుకమ్మ పండుగలు. వీటిని దృష్టిలో పెట్టుకుని జీహెచ్ ఎంసీ చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.ఒక్కో చెరువు చుట్టూ ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్టీఎల్) కవరయ్యేలా ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. చెరువుల సైజును బట్టి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అతిపెద్ద చెరువుగా చెప్పుకునే దుర్గం చెరువు చుట్టూ ఏకంగా 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా చెరువు ఎంట్రెన్స్‌తో పాటు రాకపోకలు సాగించే వారితో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న ఈవీడీఎం జవాన్ల పనితీరును కూడా ఈ సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన అదనపు కలెక్టర్ లు





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 08(తీన్మార్ న్యూస్): సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్ ప్రజల నుండి 59 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు జిల్లా అధికారులను ఆదేశించారు. రెవిన్యూ శాఖ 39, గ్రామీణాభివృద్ధి శాఖ 5, విద్యాశాఖ 4, సర్వే ల్యాండ్ రికార్డు 2, అటవీ శాఖ 2, విద్యుత్ శాఖ 2, పోలీసు, పంచాయితీ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, లీడ్ బ్యాంక్ మేనేజరు, మున్సిపాలిటీ శాఖలు ఒక్కొక్కటి ఉన్నాయని తెలిపారు.

# గ్రేటర్ లో గులాబీకి షాక్...

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ పరిస్థితి గందరగోళంగా మారింది. తెలంగాణ భవన్ లో ఆ పార్టీ నిర్వహించిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజర్ అయ్యారు. గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెపై అవిశ్వాసం పెట్టాలన్న యోచనలో బీఆర్ఎస్ ఉంది. అందుకే కార్పొరేటర్లు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ సమాచారం పంపారు.అయితే ఐదుగురు ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద హాజరు కాలేదు. కాలేరు వెంకటేష్, పద్మారావు, ప్రకాష్ గౌడ్ మాత్రమే హాజరయ్యారు. మామూలుగా అయితే ఈ సమాశం కేటీఆర్ ఆధ్వర్యంలో జరుగుతోందని పిలిచారు. కానీ కేటీఆర్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. సమావేశానికి హాజరు కాలేదు. తలసాని నేతృత్వంలో నిర్వహించారు. ఈ కారణంగా హాజరు కాలేదా లేకపోతే.. కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. సమావేశానికి హాజరు కావాలని ఫోన్లు చేసినా ఈ ఎమ్మెల్యేలు స్పందించలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే పదిమంది కార్పొరేటర్లు కూడా హాజరు కాలేదు. మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టే ప్రయత్నాలు ఈ సమావేశానికి గైర్హాజర్ అయిన నేతల వల్ల సాధ్యమయ్యే అవకాశం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. మెజార్టీ గ్రేటర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్లారని .. వారి అనుచరులైన కార్పొరేటర్లు కూడా అదే దారిలో ఉన్నారని అంటున్నారు. ఒక వేళ అవిశ్వాసం పెట్టినా మజ్లిస్ సహకరిస్తే తప్ప ముందుకు సాగలేరు. మజ్లిస్ ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయాలు సాధించింది. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అయితే రాష్ట్రంలో అధికారం పోవడంతో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అభివృద్ధి కోంస.. పార్టీ మారాలన్న ఆలోచనలో ఉ న్నారు. వారితో కాంగ్రెస్ సంప్రదింపులు జరిపిందని చెబుతున్నారు. ఇలాంటి కీలక సమయంలో ... సమావేశాలకు డుమ్మా కొట్టడంతో పార్టీ మార్పు ప్రచారాలకూ మరింత ఊపు వస్తున్నట్లవుతోంది

# ఆగస్టు 11న నీట్ పీజీ ఆన్ లైన్ టెస్ట్

న్యూఢిల్లీ, దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్-పీజీ పరీక్షను ఔఇ వాయిదే వేసిన సంగతి తెలిసిందే. జూన్ 23న ఈ పరీక్ష జరగవల్సి ఉండగా.. పరీక్షకు కొన్ని గంటల ముందు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ క్యాన్సిల్ చేసింది. నీట్ యూజీ 2024, యూజీసీ నెట్ 2024 పరీక్షల పేపర్ లీకేజీల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం తెల్పింది. అయితే తాజాగా నీట్ పీజీ పరీక్ష కొత్త తేదీలను ఔఇ ప్రకటించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆగస్టు 11న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆగస్టు 11న పరీక్ష నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్ణయించింది. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్ష జరుగుతుంది. ఉ దయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్ష నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేసింది. నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసిన రెండు వారాల తర్వాత కొత్త తేదీలను వెల్లడించింది.ఈ మేరకు రివైజ్డ్ షెడ్యూల్‌ను ప్రకటించారు. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆరోపణలు సంచలనంగా మారిన నేపథ్యంలో.. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. ఈసారి నీట్ పీజీ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించబోతున్నారు. నీట్-పీజీ పరీక్షకి కేవలం 2 గంటల ముందు మాత్రమే ప్రశ్నపత్రాన్ని తయారు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అంటే సరిగ్గా పరీక్ష రోజున.. పరీక్ష ప్రారంభానికి రెండు గంటల ముందు మాత్రమే సంబంధిత పరీక్ష కేంద్రాలకు క్వశ్చాన్ పేపర్లు పంపించాలని కేంద్రం నిర్ణయించింది.

# కలెక్టరేట్ ఆవరణలో ప్రారంభంకానున్న మహిళా శక్తి క్యాంటీన్

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**






ములుగు, జూలై 08 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కచే మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించనున్నమని క్యాంటీన్ లో కావాల్సిన వంట సామగ్రి, ఫర్నీచర్, రిఫ్రిజి రేటర్ తొ పాటు ఇతర వస్తువులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ 80 గా కాంగ్రెస్ అడుగులు...

## మరో 9 మంది కోసం గేట్లు ఓపెన్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. 80 టార్గెట్ గా పెట్టుకుని వీలైనంత త్వరగా టార్గెట్ ఫినిష్ చేయాలని హస్తం నేతలు కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య కనీసం 80కి చేరాలని డిసైడ్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందగా, కంటోన్మెంట్ ఉ ప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యా బలం 65 కి పెరిగింది. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు విడతల వారీగా కాంగ్రెస్ గూటికి చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో కాంగ్రెస్ సంఖ్యా బలం 71 కి చేరింది.ఇక ఈ రెండు మూడు రోజుల్లోనే మరిన్ని చేరికలు ఉంటాయని హస్తం నేతలు చెబుతున్నారు. ఆషాడం మొదలవక ముందే కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నట్లు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో చర్చలు పూర్తయ్యాయట. రెండు మూడు రోజుల్లోనే వారు తమ గూటికి వస్తారని హస్తం నేతలు చెబుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఒకరు కాంగ్రెస్‌లో చేరేందుకు ఒకే చెప్పినట్లు సమాచారం. ఇక మాజీ సీఎం కేసీఆర్ స్వంత జిల్లా మెదక్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారట. కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీలోని చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ టచ్‌లోకి రావడంతో ఏకంగా బీఆర్ఎస్‌ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది.మొన్నటి వరకు ఎవరిని చేర్చుకుంటే ఏం అవుతుందో అని భయపడ్డ రేవంత్, హై కమాండ్ గ్రీన్ సిగ్నల్‌తో తన దూకుడు పెంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేస్తోందని అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారట. రాష్ట్ర పరిస్థితులను రేవంత్ మొన్న ఢిల్లీ పెద్దలకు తెలిపినట్టు సమాచారం. ఏదేమైనా అనుకున్న టార్గెట్ రీచ్ కావాలని, ఎవరు అడ్డు చెప్పినా తాము చూసుకుంటామని హై కమాండ్ చెప్పడంతో రేవంత్ తన బాధ్యతను కంప్లీట్ చేసే పనిపై పూర్తి దృష్టి పెట్టారు.లోకల్ బాడీ ఎన్నికల కోసం పార్టీని పటిష్ఠం చేయడంతో పాటు ప్రభుత్వ సుస్థిరతను కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలను ఢిల్లీ టూర్ లో రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి తెలియచేశారట. పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం కాంగ్రెస్ గేట్లు తెరిచామని ప్రకటించిన హస్తం నేతలు చేరికలకు కొద్ది రోజులు విరామం ప్రకటించారు. ఇక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో తమతో కలిసి వస్తామని గతంలో చెప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో టచ్ లోకి వెళ్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా సాధించకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకునే ఆలోచనలో పడ్డట్టు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తెచ్చేందుకు బీజేపీ సైతం ప్రయత్నాలు మొదలు పెట్టింది. దీంతో ఎమ్మెల్యేలను బీజేపీలోకి వెళ్లకుండా కట్టడి చేయడం, తమతో కలుపుకుపోవడం వెంటనే జరగాలని హస్తం నేతలు భావిస్తున్నారు.ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలపై కూడా కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. మెజారిటీ ఎమ్మెల్సీలు తమకు నెక్స్ట్ టర్మ్ రెన్యూవల్ చేస్తే చేరేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే పార్టీ పాలసీ ప్రకారం ముందే హామీ ఇవ్వలేమని పార్టీలో చేరితే మాత్రం సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యనేతలు హామీ ఇస్తున్నారట. దీంతో రాత్రికి రాత్రే ఆరుగురు ఓఒలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఇంకో 9 మంది ఓఒల లను పార్టీలోకి ఆకర్షించి 2/3 మెజార్టీ కంప్లీట్ చేస్తే, ఃఖీా విలీనం చేసుకునే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఎమ్మెల్సీలను కూడా కాంగ్రెస్ గూటికి చేర్చుకొని పెద్దల సభను కూడా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకొచ్చే కీలక బిల్లులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మండలిలో కూడా మెజారిటీ సాధించాలని పార్టీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీలతో మాట్లాడే బాధ్యతను పలువురు మంత్రులకు అప్పచెప్పినట్టు సమాచారం.

# డాక్టర్ వైయస్సార్ 75 వ జయంతి వేడుకలు



ఆత్మకూర్, జులై 08 (తీన్మార్ న్యూస్): దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు కర్ని గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఆయన వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఆయన కొనియాడారు. ఆయన అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు నేటికీ తెలుగు రాష్ట్రాలలో కొనసాగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైబు, నాగరాజ్ రెడ్డి, ఎల్లప్ప, రవి, వెంకటేష్, శ్రీహరి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- అందేజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నర్సింహా**





చిట్యాల, జూలై 08(తీన్మార్ న్యూస్): మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దండు సత్తయ్య అనారోగ్యం కారణంగా సోమవారం మరణించారు. విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నర్సింహా వారి మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, మండల నాయకులు మాజీ ఎండోమెంట్ చైర్మన్ గోలి గణేష్, కాటం సత్తయ్య, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకింది వెంకటేశం, దొండ యాదయ్య, మంకాల నరేందర్, గోలి సురేష్, మంకాల బిక్షం, పంది భాస్కర్, మంకాల మహేష్, ఉమ్మెత్తల శివ , బైకాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి సింఘ్వీ

హైదరాబాద్: తెలంగాణలో రాజ్యసభ సీటు ఎవరికి దక్కనుంది? తెలంగాణలో కాంగ్రెస్ నేతలకు ఆ సీటు ఇస్తారా? లేకా సీనియర్లకు ఇస్తారా? ఇదే చర్చ తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో మొదలైంది. రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు రాజీనామా చేయడంతో ఆ సీటు ఎవరికి ఇస్తారన్న దానిపై నేతలు చర్చించుకోవడం మొదలైంది.తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో ఇక్కడవాళ్లకు సీటు ఇవ్వడం ఖాయమన్నది కొందరి నేతల వాదన. కానీ ఈ సీటును పార్టీలోని కీలక నేతకు ఇవ్వాలని కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచన చేస్తుందనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏఐసీసీ అధికార ప్రతినిధి, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్‌మను సింఘ్వీకి ఆ సీటు ఇవ్వడం ఖాయమంటూ వార్తలు వస్తున్నాయి.పార్టీ హైకమాండ్ ఆయనకు దాదాపుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికల్లో అభిషేక్ మనుసింఘ్వీ అనుకోకుండా ఓటమి పాలయ్యారు. దీంతో ఆయనను మరో చోట నుంచి పెద్దల సభకు పంపాలని భావిస్తోంది. ఈ సమయంలో బీఆర్ఎస్ నుంచి కేశవరావు కాంగ్రెస్‌లోకి వచ్చారు. కేకే రూపంలో సింఘ్వీకి అదృష్టం కలిసి వచ్చిందని అంటున్నారు.ఇప్పటికే కేకే తన రాజీనామాను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కడ్‌కు అందజేశారు. ఒక పార్టీ నుంచి పదవి పొంది మరో పార్టీలో చేరినప్పుడు రాజీనామా చేయడం నైతిక బాధ్యతను ఆ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నేత కేశవరావుకు కేబినెట్ హోదాతో కూడిన ప్రత్యేక సలహాదారు పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సూచన ప్రాయంగా చెప్పినట్టు తెలుస్తోంది. సీక్రెట్ ఆపరేషన్ లో రేవంత్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనాటికి ఎమ్మెల్యేల బలం పెంచుకునేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పథకాలు రచిస్తోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బీఆర్ఎస్‌ను మానసికంగా బలహీనంగా మార్చేస్తోంది. కనీసం ఆ పార్టీ నుంచి ఎవరెవరు కాంగ్రెస్ లో చేరుతున్నారో కూడా తెలియనీయకుండా.. లీకులకు బ్రేకులు వేసి మరీ చేర్చుకుంటోంది. సొంత పార్టీ నేతలే ఒకరిని ఒకరు అనుమానాస్పదంగా చూసుకునే పరిస్థితి ఏర్పడింది బీఆర్ఎస్ కు. అసలేం జరుగుతోందో తెలియని డైలమాలో ఉంది ఆ పార్టీ క్యాడర్ మొత్తం. ఇలాంటి పరిస్థితిలో బీఆర్ఎస్కు మరో భారీ దెబ్బ తగిలింది. గురువారం అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా కూడా హడావుడి లేకుండా, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఎమ్మెల్సీల చేరిక జరిగింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాసు మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు ఉన్నారు.ఇకపై కంటిన్యూగా జాయినింగ్స్ ఉంటాయని టీపీసీసీకి చెందిన నేతలు చెబుతున్నారు.. తమ టార్గెట్ 25 మంది ఎమ్మెల్యేలని, ఇప్పటికే ఆరుగురు చేరగా, త్వరలో మిగతా వారంతా చేరుతారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకుంటే ప్రస్తుతం అధికార పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరుకుంది. కాగా తెలంగాణ శాసన మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఆరుగురు మాత్రమే సభ్యులున్నారు. తాజాగా ఆరుగురు సభ్యులు చేరడంతో వారి బలం 12కు చేరింది. వామపక్ష ఎమ్మెల్సీ మద్దతుతో కలిపితే 13కు చేరుతుంది. కాంగ్రెస్ పార్టీకి మరో ఐదారు సీట్లు ఉంటే మండలిలో కూడా మెజారిటీ దక్కుతుంది. ప్రస్తుతం తెలంగాణ మండలిలో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. కీలక బిల్లులను నెగ్గించుకునే రేవంత్ ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగే వీలుంటుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, భాను ప్రసాద్, దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ హోటల్ సమావేశమైన వారు రాత్రి 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ముగించుకుని ఇంటికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. సీఎం ఢిల్లీ నుంచి వచ్చిన నిమిషాల్లోనే చేరికల కార్యక్రమం చకచకా పూర్తవడం గమనార్హం.

# ఇక ట్రూ కాలర్ అవసరం లేదు

## జూలై 15వ తేదీ నుంచి కొత్త సేవలు కీలక నిర్ణయం తీసుకున్న ట్రాయ్

తెలియని వ్యక్తులు, అన్ నోన్ నెంబర్స్ నుంచి కాల్స్ వస్తే ఎవరు చేశారో తెలుసుకునేందుకు ట్రూ కాలర్ యాప్ అందుబాటులో ఉంది. దానితో పాటు ఎన్నో యాప్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిని ఉపయోగించే సమయంలో కన్ని రకాల సమస్యలు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా ఇలాంటి థర్ట్ పార్టీ యాప్స్ ను ఉపయోగిచే సమయంలో మీ ఫోన్ కాల్స్ కి సంబంధించిన పర్మిషన్స్ యాప్ వాళ్లకు ఇవ్వాల్సి ఉంటుంది. మీ ఫోన్లోని కాంటాక్ట్స్ తో పాటు కాల్ వివరాలను సదరు యాప్స్ చేరుతాయి.అయితే ఇలాంటి సమస్య లేకుండా, అసలు ఏ యాప్ అసవరం లేకుండానే ఇకపై అన్ నోన్ నెంబర్స్ నుంచి వచ్చే కాల్ తెలుసుకోవచ్చు. ఇందుకోసమే టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మీకు వచ్చే కాల్స్ వివరాలు ఏ యాప్ అవసరం లేకుండా స్క్రీన్ పై డిస్ ప్లే అవుతాయి. దీంతో మీకు ఎవరు కాల్ చేశారో తెలుసుకోవచ్చు. ఇందుకోసం ట్రాయ్.. నేమ్ ప్రెజెంటేషన్ సర్వీస్ ను యాక్టివేట్ చేయనుంది. జూలై 15వ తేదీ నుంచి ఈ సేవలను ట్రాయ్ ప్రారంభించనుంది.

# శాసన మండలి రద్దవుతుందా....?

హైదరాబాద్: తెలంగాణ శాసన మండలి ఉనికే ప్రమాదంలో పడిందని సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ ఎంపీ వినోద్ కుమార్. రాజ్యాంగం 171 సెక్షన్ ప్రకారం ఎవరైనా కోర్టుకు వెళితే వెంటనే కౌన్సిల్ రద్దయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇంతకీ సడన్ గా తెలంగాణ శాసన మండలికి వచ్చిన ప్రమాదం ఏంటి..? ఆయా రాష్ట్రాలు ఎగువ సభగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ఆర్టికల్ 169, 170, 171, 172 లో ఉన్న నిబంధనలను పాటించాలి. ఆర్టికల్ 171 ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా శాసనమండలి ఏర్పాటు చేయాలనుకుంటే అక్కడున్న శాసన సభ్యుల సంఖ్యలో 1/3 వంతుల సంఖ్యతో కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలి. అదే రాజ్యాంగంలో ఆర్టికల్ 172 లో ఇదే కౌన్సిల్ ఏర్పాటు కోసం మరో నిబంధన పొందుపరిచారు. ఎమ్మెల్యేల సంఖ్యలో 1/3 విభజించిన ఎమ్మెల్సీల సంఖ్య 40 కి తగ్గకూడదు. అంటే ఏ రాష్ట్రంలోనైనా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా 40 మంది ఎమ్మెల్సీలు ఉంటేనే అది సాధ్యమవుతుంది. అందుకోసం కచ్చితంగా 120 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే ఆ రాష్ట్రంలో కౌన్సిల్ ఉండే అవకాశం ఉంది. ఇందువల్లనే గోవా, జార్ఖండ్ లాంటి చిన్న రాష్ట్రాలలో శాసనమండలి లేదు.ఇక రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ శాసన సభ్యుల సంఖ్య 119. కానీ అప్పటికి ఉన్న చట్ట ప్రకారం ఒక నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యే కలుపుకుంటే 120 కి చేరింది. దీంతో 40 మందితో శాసనమండలి ఏర్పాటు చేశారు. కానీ ఆ తర్వాత 2018లో కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ శాసనసభ్యుల విధానాన్ని రద్దు చేసింది. దీంతో మొన్నటి అసెంబ్లీ 119 మంది సభ్యులతోనే మొదలైంది. ఇలా 119 లో 1/3 చేస్తే 39 మంది శాసనమండలి సభ్యులు మాత్రమే వస్తారు. కనీసం 40 మంది ఉంటేనే శాసనమండలి ఉండాలని చట్టానికి ఇది విరుద్ధంగా ఉంటుందనేది మాజీ ఎంపీ వినోద్ వాదన.ఇప్పుడు ఎవరైనా కోర్టుకు వెళ్తే శాసనమండలి రద్దడం ఖాయమని అందుకే ఆయన చెప్తున్నారు. తెలంగాణ శాసనమండలి మనుగడ ప్రమాదంలో పడింది అంటున్నారు ఃఖీూ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్. తెలంగాణలో శాసనమండలి కొనసాగాలంటే.. అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలంటున్నారు. లోక్ సభలో, శాసనసభలో నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ సభ్యులను మోదీ ప్రభుత్వం తొలగించడంతో రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు వినోద్. ప్రస్తుతం రాష్ట్రంలో మండలి రాజ్యాంగం ప్రకారం లేదని, ఎవరైనా కేసు వేస్తే మండలి రద్దు అవుతుందన్నారు. తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని వినోద్ సూచిస్తున్నారు.రాజ్యాంగం ప్రకారం కనీసం తెలంగాణ శాసనమండలిలో 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయం లేవనెత్తి ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే వెంటనే శాసన మండలి రద్దు అయ్యే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడుతుందన్నారు. రాష్ట్రంలో శాసన మండలి కొనసాగాలంటే ఎమ్మెల్యేల సంఖ్య పెరగాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపునకు కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు. విభజన చట్టంలోని 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో ఎమ్మెల్యేల సంఖ్య 153కి, ఏపీలో అసెంబ్లీ సీట్లను 225కు పెంచాల్సి ఉందన్నారు. అసెంబ్లీ సీట్లను పునర్ విభజన చేయాలని కోరితే కేంద్రం స్పందించలేదని ఆరోపించారు.తెలంగాణ సర్కార్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి.. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగేలా చేస్తుందా..? లేక మండలి రద్దవుతుందా..? అనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వినోద్ కామెంట్స్ వెనుక ఉన్న మర్మమేంటీ..? ఇప్పుడే రద్దు అంశం ఎందుకన్న దానిపైనా తెగ చర్చ నడుస్తోంది.

# ధరణి... మారని ధోరణి

నిజామాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి అక్రమాల పుట్టగా తయారయింది. అందుకే కాంగ్రెస్ సర్కార్ ధరణి ప్రక్షాళన చేపట్టింది. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. అయితే భూ సమస్యలు పరిష్కరించేందుకు పారదర్శకంగా ధరణి పోర్టల్‌ను తీర్చిదిద్దినా ..వివిధ దశల్లో దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే దాదాపు 61,019 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. వరుస ఎన్నికలకు తోడు రెవెన్యూ అధికారుల బదిలీ, కొత్తగా వచ్చిన అధికారులు వీటి పరిష్కారానికి అంతగా ఆసక్తి చూపక పోవడంతో దరఖాస్తుల సంఖ్య పేరుకుపోయింది. కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. ఫైల్స్ అన్నీ తిరిగి వెనక్కి పంపించేస్తున్నారు మరోపక్క ధరణి సమస్యలను పరిష్కరించాలని సమీక్షలు నిర్వహిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.వ్యవసాయ భూముల రక్షణకు తీసుకువచ్చిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారింది. అయితే ఇందులో మార్పులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చట్టంలోనే కాదు దానిని అమలు చేసే అధికారుల్లో అక్రమార్కులు తయారయ్యారు. అందులోని లోసుగులను అనుకూలంగా మల్చుకొని రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు ప్రతి స్లాట్ బుకింగ్ కు ఒక రేటుగా నిర్ణయించి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా అధికారులు దండుకుంటున్నట్లు తెలిసింది. కిందిస్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారి వరకు పైసలిస్తేనే పనులు జరుగుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల వీణవంక రెవెన్యూ కార్యాలయంలో ఓ మహిళ అమెరికాలో ఉండగా ఆమెకు చెందిన 22 గంటల భూమిని ఫోర్జరీ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ధరణి ఆపరేటర్ భూమి కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు అయింది .ఈ విషయంలో తహశీసిల్దార్ తిరుమల రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,ధరణి ఆపరేటర్ అరుణ్ లను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ధరణి సెక్షన్లో కొన్ని జిల్లాలలో అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో రాజకీయ నేతలు, దళారులు, వ్యాపారులకు మాత్రమే పనులు సాఫీగా సాగుతున్నాయి. సామాన్యులకు చుక్కెదురే అవుతుంది. నెలల తరబడి తిరిగినా ఫైల్ కదడం లేదు. అసలు సమస్య ఏమిటో ఎవరు చెప్పరు. ఐదు గుంటల కోసం స్లాట్ బుక్ చేస్తే చేయరాదు అంటూ కొర్రీలు పెట్టి వారి దగ్గర డబ్బులు గుంజుతారు.కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. ఫై?ల్స్ అన్నీ తిరిగి వెనక్కీ పంపించేస్తున్నారు. శాసన సభ ఎన్నికల సమయంలో కొన్ని జిల్లాలకు కలెక్టర్లు మారారు. కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా ధరణి దరఖాస్తులను తిరిగి వెనక్కీ పంపించేస్తుంటారు. అలాగే రెవెన్యూ ఉన్నతాధికారులు మారినప్పుడు కూడా ఇలానే జరుగుతోంది. ఇప్పటి వరకూ కలెక్టర్లు మారినప్పుడల్లా ఫైల్స్ తిరిగి పంపిండంతో తహసీల్దారు స్థాయిలో ధరణి దరఖాస్తులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాయి. తెలంగాణ పరిధిలో అనేక జిల్లాలలో వేలసంఖ్యలో భూ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. ఈ క్రమంలో ధరణి దరఖాస్తుల అమోదం, తిరస్కరణలకు సంబంధించి కలెక్టర్లకు మాత్రమే ఉన్న అధికారాలను విభజించారు. మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి తహసీల్దార్లు నాలుగు రకాల మాడ్యుళ్లకు సంబంధించిన దరఖాస్తులు పరిష్కరిస్తున్నారు. అసైన్డ్ భూములతో పాటు అన్ని రకాల వారసత్వ బదిలీ ప్రక్రియలు, భూ సమస్యలకు సంబంధించిన వినతులు, తదితర సమస్యలను తహసీల్దార్లు పరిశీలించనున్నారు. మరికొన్ని సమస్యలను ఆర్డీవో పరిష్కరించనున్నారు. ధరణిలో తప్పొప్పుల సవరణ, నిషేధిత జాబితా, దస్త్రాల ఆధునికీకరణ తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను మండల, జిల్లా స్థాయిలోనే పరిష్కరించేలా అదేశాలిచ్చినా? ఫలితం లేకుండా పోతుంది.

# మారని ఉద్యోగుల తీరు...

హైదరాబాద్, తెలంగాణలో పాలనపై రేవంత్ రెడ్డి సర్కార్ తనదైన మార్క్ చూపించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని వివిధ శాఖల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంత్రులంతా ఆయా శాఖల కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. అయితే మంత్రులు ఆకస్మికంగా తనిఖీలు చేసి ఉద్యోగులకు సర్‌ప్రైజ్ ఇవ్వాలని చూస్తే ఉద్యోగులే మంత్రులకు షాకులు ఇస్తున్నారు. ఆఫీసులకు వెళ్లిన మంత్రులకు ఖాళీ కుర్చీలే కనిపిస్తున్నాయి. అందులో ఉండాల్సిన ఉద్యోగులు మాత్రం తర్వాత తాపీగా వస్తుండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమయానికి రారనే ప్రచారంతో అసలు అధికారులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర మంత్రులు వరుసగా తనిఖీలు చేస్తూ వారిలో జవాబుదారీతనాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మంత్రిని చూసి ఉద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. నిర్దేశిత సమయానికి కొంత మంది మాత్రమే ఉద్యోగులు హాజరవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఎంత మంది ఉద్యోగులు హాజరయ్యారంటూ అటెండెన్స్ బుక్ చూడాలంటూ సూచించారు. మీకు టైమ్ టేబుల్ ఉండదా..? లేట్‌గా వస్తే అడిగేవారు లేరా..? అని ప్రశ్నించారు.ఉద్యోగులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అసలు డ్యూటీకి హాజరవుతున్నారా..? వారి పనితీరు ఎలా ఉంది అనే దానిపై వరుస తనిఖీలు చేస్తూ ఆరా తీస్తున్నారు. ఉద్యోగులు టైమ్‌కి రాకపోయినా, పని తీరు సరిగ్గా లేకపోయినా నివేదికలు అడుగుతున్నారు. కొన్నిసార్లు అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు నిర్లక్ష్యం వహించే ఉద్యోగులకు భయం పుట్టేలా ఈ తనిఖీలు జరుగుతున్నాయని తెలిసింది. ఇక నుంచి తప్పకుండా అందరూ ఉద్యోగులు సమయానికి విధి నిర్వహణకు హాజరవ్వాలని ఆదేశించారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు.వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది విధులకు నిర్దేశిత సమయానికి హాజకాకపోవ డంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఆర్ అండ్ బీ సెక్షన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆర్ అండ్ బీ విభాగంలో ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడంతో షాక్ తిన్నారు. ఇక తుమ్మలకు ఇలాంటి వాతావరణం కనిపించడంతో అధికారులపై సీరియస్ అయ్యారు.

# అసంతృప్తితో కొండా సురేఖ

వరంగల్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మరో వికెట్ పడింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. రెండు నెలలుగా సారయ్య పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సారయ్య చేరిక తో వరంగల్ లో రాజకీయ అలజడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సారయ్య 1999 నుండి 2009 వరకు వరుసగా మూడుసార్లు గెలిచారు. 2009 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా చేశారు. 2014 ఎన్నికల్లో బీ అర్ ఎస్ అభ్యర్థి కొండా సురేఖ చేతిలో ఓడిపోయారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా 2016 లో బీ అర్ ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందనుకున్నాను. సిట్టింగ్ ఎమ్మెల్యే కొండా సురేఖ, సారయ్య ను కాదని అప్పటి మేయర్ నరేందర్ కు వరంగల్ తూర్పు టిక్కెట్ ఇచ్చారు. దీంతో సురేఖ తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్ళగా. సారయ్య కు 2020 లో కే సీ ఆర్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సారయ్య స్వంత గూటికి చేరుకున్నారు.సారయ్య కాంగ్రెస్ లో చేరికతో రాజకీయ అలజడి మొదలైంది. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలిచిన కొండా సురేఖ మంత్రిగా ఉన్నారు. ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా బీ అర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నేతలు క్యూ కడుతున్నారు. మంత్రి సురేఖ చేరిక ల పై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. సొంత నియోజకవర్గ వరంగల్ తూర్పు తో పాటు కొండ సురేఖ పాత నియోజకవర్గం పరకాలలో తనకు తెలియకుండా ఎలా పార్టీలో కి చేర్చుకుంటారని గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో సారయ్య కాంగ్రెస్ లో చేరడంతో కొండా సురేఖ అంతర్మానంలో పడింది. ఇప్పటికే సురేఖ కొత్తగా వచ్చిన నేతలను కలుపుకొని పోక పోవడం, దూరంగా పెట్టడంతో రాజకీయ దుమారం కొనసాగుతుంది.

కొండా సురేఖ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వసంతృప్తి తో ఉన్నారట. ఇదే సమయంలో బసవరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తూర్పు నియోజకవర్గంలో రాజకీయ అలజడి మొదలైందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి సైతం అనేకసార్లు కొండ దంపతులను మందలించినట్టు సమాచారం.సారయ్య ను సైతం కొండా సురేఖకు తెలియకుండానే పార్టీలోకి తీసుకువచ్చారనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర పర్యటన రోజే సారయ్య చేరిక ఖరారైంది. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సారయ్య తో మంతనాలు జరిపారు. బస్వరాజు సారయ్య వరంగల్ తూర్పు నియోజకవర్గం తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు. హంగు ఆర్భాటాలని లేని నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉండే నేతగా సారయ్య కు మంచి గుర్తింపు ఉంది.

# లక్షల విలువ గల గుట్కాలు స్వాధీనం

సిద్దిపేట :ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు, విలువ 1,46,130 రూపాయలు పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు. ద్దిపేట పట్టణం టీ. మురళీకృష్ణ, హోల్ సేల్ కిరాణా షాప్ యజమాని తెరల సాయి కృష్ణ నివాసం సిద్దిపేట పట్టణం. అతను ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ డబ్బాలతో హోల్ సేల్ గా అమ్ముతున్నాడని అమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ బాక్సులలో ప్యాక్ చేసి ఉన్నవి మొత్తం గుట్కా ప్యాకెట్ల విలువ 1,46,130 గలవిపట్టుకున్నారు.సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# సహకార సంఘాల ద్వారానే మెరుగైన భవిష్యత్తు

మంథని: సహకార సంఘాల ద్వారానే మెరుగైన భవిష్యత్ నిర్మించవచ్చని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో సహకార ఉద్యమం వ్యాప్తి చెందిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి, యునైటెడ్ నేషన్స్ కమిటీ ఫర్ ప్రమోషన్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ కో ఆపరేటివ్స్ సంయుక్తంగా జెనీవా దేశంలో జూలై నెల 1995వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఇంటర్నెషనల్ కో ఆపరేటివ్ అలయన్స్ వారు కో ఆపరేటివ్ ఉద్యమం అభివృద్ధి సమీక్షించుకోవడానికి ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. చిన్న వ్యాపార సంస్థల నుండి బడా వ్యాపార సంస్థల వరకు, మత్స్య, పాల ఉత్పత్తులు, ఫిషరీస్, మొదలగు వాటిని ప్రోత్సహిస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా సహకార సంఘాల ద్వారా రైతులకు పంట పెట్టుబడుల కోసం రుణాలు ఇవ్వడంతో పాటు ఎరువులు విత్తనాలు, పెస్టిసైడ్స్, మినరల్ వాటర్, తదితర సేవలను అందిస్తున్నాయని అన్నారు. భారత అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నాయని ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సహకార రంగ అన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, దాసరి లక్ష్మీ-మొండయ్య, మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రి రమ-సురేష్ రెడ్డి, తాజా మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీంఖాన్, నాయకులు మంథని విజయ్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

### సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం
### సైబర్ నేరాలకు చెక్
### సైబర్ నేరాలకు గురైనవారు ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయండి..!
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటూ వారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సైబర్ నేరాలకు చెక్ పెట్టాలని, సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మన బలహీనతనే సైబర్ నేరగాళ్ల బలం అని తక్కువ సమయంలో డబ్బులు సంపాదన, వ్యక్తి గత విషయాలు పంచుకోవడం మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటిపి షేర్ చేయడం, ఆన్లైన్ లో ఉద్యోగాల కోసం వెతకడం, ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం, మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ పెరితో ఎరవేసి క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బుకు ఊడ్చేస్తారని, ఇలాంటి సైబర్ మోసాలు ఎక్కవగా జరుగుతున్నయని, ఇట్టి సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సైబర్ మోసగాల్లో చేతిలో మోసపోయిన బాధితుల కోసం జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్స్ ని నియమించడం జరిగిందని సైబర్ నేరాలకు గురైనవారు నేరుగా మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో లేదా ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయలని తెలిపారు. జిల్లాలో వారం రోజుల వ్యవధిలో వ్యవధిలో నమోదైన సైబర్ కేసులు. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి క్రిప్టో కరెన్సీ గురించి మరియు ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తామని చెప్పి వాట్సాప్ లో ఒక నెంబర్ నుంచి మెసేజ్ వచ్చింది అది చూసి నిజమే అనుకొని వాళ్లతో కాంటాక్ట్ అవ్వగా ఒక వాట్సాప్ గ్రూప్ లో యాడ్ చేసి ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తూ ఒక ఆప్ లో ఇన్స్టాల్ చేస్తే ఎక్కువ అమౌంట్ వస్తాయని నమ్మించి ఒక ఫేక్ యాప్ లో ఇన్వెస్ట్మెంట్ చేపించారు తర్వాత విదిరా చేసుకుందామంటే ఇవ్వలేదు బాధితుడు 2,62,000 నష్టపోయాడు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రేడింగ్ గురించి సలహాలు ఇస్తామని చెప్పి ఒక వాట్సాప్ గ్రూప్ లో ఆడ్ చేసి మొదటగా ట్రేడింగ్ ఒక యాప్ లో ఇన్వెస్ట్ చేపించగా కొంత తక్కువ అమౌంట్ను రిటర్న్ ఇవ్వడం జరిగింది దాంతో అది నిజమైన ట్రేడింగ్ యాప్ అనుకొని బాధితులు అందులో ఇన్వెస్ట్ చేసి దాదాపుగా 28,75, 000 వేల రూపాయలు నష్టపోయారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఫేస్బుక్లో బైక్ అమ్ముతారు అని చూసి వాళ్లకు కాంటాక్ట్ అవ్వగా బైక్ ని తక్కువ ధరకే ఇస్తామని నమ్మించి చాట్ చేసి రూపంలో వివిధ చాట్ చేశాను చెప్పి బాధితులు వద్ద నుంచి దాదాపుగా 44,500 రూపాయలు తీసుకోవడం జరిగింది.-తర్వాత బాధితునికి ఫ్రాడ్ అని తెలిసి 44,500 రూపాయలు నష్టపోయారు. సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి. కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి.అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు.లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు.అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.లాంటా యాప్స్ లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు.ఈజీ రిటర్న్లు, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.×పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటి వివరాలను ఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్ చేయవద్దు మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవద్దు.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి.

# రామగుండం ఇంద్రనగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్ డాగ్స్ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగం..!

రామగుండం: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇంద్రనగర్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐజీ అదేశాల మేరకు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ పర్యవేక్షణలో రామగుండం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీ లో ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి కాలనీ వాసులతో ఏసిపి మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజల రక్షణ భద్రత పోలీస్ బాధ్యత అని గ్రామంలో కొత్త వ్యక్తులు నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉ ంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్ మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ మరియు షీ టీమ్ డయల్ 100 గురించి అవగాహన కల్పించడనీ జరిగింది.

యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్ మత్తు పదార్థాలను గుర్తించుటకు శిక్షణ పొందిన, డాగ్స్ ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, గోదావరిఖని ఎస్ఐ లు సమయ్య, శ్రీనివాస్, సుగుణకర్, గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐలు సనత్ రెడ్డి, వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్లపై విచారణ ఏది ?

### జిల్లాలో రిజిస్టర్ ఉన్నట్టా లేనట్టా ?

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతి కంపుతో కూరుకుపోయన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలోని పలు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ ల అవినీతి పనులపై ప్రజల్లో ఎక్కువగా చర్చ సాగుతుంది. సబ్ రిజిస్టర్ల విచ్చలవిడి పనుల వల్ల రిజిస్టర్ కార్యాలయాలు ప్రజల విశ్వసనీయతను కోల్పోతున్నాయని బాహాటంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాతరేసి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సబ్ రిజిస్టర్లు వ్యవరిస్తుండడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వారి పనుల వలన అక్కడ పనిచేస్తున్న అధికారులను ప్రజలు నమ్మలేకపోతున్నారు. ఎంతసేపు కార్యాలయానికి వచ్చిన ప్రజలను ముక్కుపిండి డబ్బులు కాజేయడమే కానీ వారికి నిస్వార్థంగా సేవ చేద్దాం అన్నా ఆలోచన లేదన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వేలల్లో జీతాలు తీసుకుంటూ ప్రజల నుండి మామూళ్లు దండుకోవడం ఏమిటని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సబ్ రిజిస్టర్ ల నిర్వాకంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడటమే కాకుండా కార్యాలయాల ప్రతిష్ట దిగజారి పోతుందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.సబ్ రిజిస్ట్రార్ల అవినీతి పనులను జిల్లా ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల, జనగామ, వరంగల్, హనుమకొండ, భీమ్దేవరపల్లి సబ్ రిజిస్టర్ల వ్యవహారం జిల్లాలో ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అదే కాకుండా పరకాల లోని జూనియర్ అసిస్టెంట్గా విధులను నిర్వహిస్తూ, డాక్యుమెంట్ రైటర్ గా మారి ప్రజల వద్ద నుండి వేలల్లో డబ్బులు గుంచి డాక్యుమెంట్లు తయారు చేయడం పరకాల ప్రజలను విస్మయానికి గురిచేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సబ్ రిజిస్టర్ లపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వ్యక్తమవుతున్న జిల్లా రిజిస్టర్ స్పందించకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రతి మూడు నెలలకు ఓసారి లేదా కొద్ది మాసాలకు ఒకసారి జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలను తనిఖీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా సబ్ రి స్టార్లు ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా తయారై అవినీతి కంపును వెదజల్లుతున్నాయి అన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో అవినీతి పనులకు పాల్పడుతున్న పలుకుబడి కలిగిన సబ్ రిజిస్టర్ లను వదిలివేసి సామాన్యులను విచారణ చేసి సస్పెండ్ చేసిన సంఘటనలు వరంగల్ జిల్లాలో తీవ్ర చర్చని అంశంగా మారాయి. జిల్లాలోని పెద్దగా ఆదాయాన్ని అందించే సబ్ రిజిస్టర్ కార్యాలయాలను పనిచేస్తున్న పెద్ద పెద్ద తిమింగలాలను వదిలి సామాన్యులపై జిల్లా రిజిస్టర్ చర్యలకు దిగుతున్నారని జిల్లా ప్రజలు విమర్శిస్తున్నారు.

## ఉప్పల్ లో అక్రమ కట్టడాల కూల్చివేతలు

మేడ్చల్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎఫెక్ట్ తో ఉప్పల్ సర్కిల్ 2 లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభం అయ్యాయి. ఉ ప్పల్ జీహెచ్ ఎంసీ లో జరిగిన సమీక్ష సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ పై ఎమ్మెల్యే గరంగరంఅయిన విషయం తెలిసిందే. దాంతో అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ఉ క్కుపాదం మోపారు. హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లోని అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసారు. టౌన్ ప్లానింగ్ అధికారి పై విమర్శలకు గానూ రేపటి నుండి ఉప్పల్ బాగాయత్ లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. .

# మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేసే ప్రజలు ఊరుకోరు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు.
### కమాన్ పూర్ ప్రజా క్రాంతి

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ప్రజలు ఊరుకోరని డల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, ప్యాక్స్ ఛైర్మెన్ ఇనగంటి భాస్కర్ రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజి ఎంపీపీ మల్యాల రానీచందర్ గౌడ్ హెచ్చరించారు.ఈ మేరకు శనివారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...మంత్రి శ్రీధర్ బాబు ని విమర్శించే హక్కు పుట్ట మధుకు లేదనిమంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఉరుకునేది లేదు అని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే హక్కు మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధుకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఇటీవల కూలిన ఓడేడు బిడ్డీ గార్డెర్లు పై పుట్ట మధు చేసిన వ్యాఖ్యలపై వారు ఘాటుగా స్పందించారు. మంత్రి శ్రీధర్ బాబుపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన బ్రిడ్జిని మళ్లీ మంత్రి శ్రీధర్ బాబు పై రుద్దడం సాధికాదని వారన్నారు. ఇటువంటి చౌకబారు ప్రకటనలు చేస్తే సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల సింగిల్ విండో అధ్యక్షులు ఇనగంటి భాస్కర్ రావు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మల్యాల రామచంద్రన్ గౌడ్ మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాద్రపు శంకర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిగురు మొండయ్య మండల కాంగ్రెస్



కార్యదర్శి కుశన రవి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్సర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి కమాన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్ జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు భూస తిరుపతి రొంపుకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నరేందర్ పెంచికల్పేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరువురాల శేఖర్ గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ సిద్దిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శీను నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి రాజయ్యమాజీ సర్పంచ్ కటకం రవీందర్ తొగరి అశోక్ పిడుగు నరసయ్య కమ్మ గోని మల్లయ్య ఆడవాళ్ళ చంద్రయ్య బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ బుర్ర సత్యం సింగిల్ విండో డైరెక్టర్ గుండెటి శ్రీ మూర్తి మారైన ముత్యాలు యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ సతీష్ మాతంగి సదానందం కోలా తిరుపతి గౌడ్ కటికె రెడ్డి తిరుపతి చిక్కుల శ్రీనివాస్ దాసరి శంకర్ అభ్యంగుల కొమురయ్య దాసరి శంకర్ దాసరి రాజేష్ కామెరా నరేష్ చొప్పరి శ్రీనివాస్ గీసా రవి మార్కాపరసరం బొంగోని వీరన్న బంగారి వెల్డింగ్ రవి తాటికొండ శేఖర్ కలువల ప్రకాష్ మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది

### నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుంది

హైదరాబాద్: కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే లో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు.

నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యా సాధ్యాలపై చర్చించారు.

గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్ లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు. నోటిఫికేషన్లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే. ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్లే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు.

గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల పెంపు మీద కూడా చర్చ జరిగింది. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచటం కూడా నోటిఫికేషన్ ను ఉల్లంఘించినట్లే అవుతుందని, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్ 1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని చెప్పారు. గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జులై 17నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే 7, 8 తేదీల్లో గ్రూప్ 2 ఉండటంతో ప్రిపరేషన్లు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరీక్షల తేదీల విషయంలో టీజీ పీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.

# ఆషాఢంలో దుర్గమ్మ ఆరాధన ఎందుకంత ప్రాముఖ్యత?

### - సారె మహోత్సవం వెనుక కథేంటి?

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు ఎన్నడూ లేని విధంగా ఇంద్రకీలాద్రిపై భక్తులు కిటకిటలాడతారు. మేళతాళాలతో వచ్చి దుర్గమ్మకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.అయితే ఆషాఢం మాసంలో ఇంద్రకీలాద్రిపై సారె మహోత్సవం ఎందుకు నిర్వహిస్తారో మీకు తెలుసా? తెలుగు పంచాంగం ప్రకారం ఆషాఢ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఎలాంటి శుభకార్యాలూ జరగకపోయినా పూజాది కార్యక్రమాలకు ఈ మాసం ఎంతో పవిత్రమైనది. ఒక్క ఆషాఢ మాసంలోనే సుమారు 2లక్షలకు పైగా భక్తులు విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకుంటారు. సారె రూపంలో తమకు తోచిన వస్తువుల్ని ఇంద్రకీలాద్రి అమ్మవారికి ఉడతాభక్తిగా సమర్పించుకుంటారు. ఈ మాసంలోనే అమ్మవారు శాకాంబరీ దేవిగానూ దర్శనమిస్తారు.

ఆషాఢ మాసంలో శుభకార్యాలు ఎందుకు నిషేధం?:

పురాణాల ప్రకారం ఆషాఢ మాసంలో శ్రీ మహా విష్ణువు 4 నెలల పాటు విశ్రాంతి తీసుకుంటాడు. ఈ నేపథ్యంలోనే ఆషాఢ మాసంలో శుభ కార్యాలు చేయడాన్ని నిషేధించారు. అయితే ఈ మాసం తీర్థయాత్రలు, ఉపవాస దీక్షలు వంటి పూజాది కార్యక్రమాలకు అనువైనది. ముఖ్యంగా వ్యవసాయానికి ఈ మాసం చాలా ప్రాముఖ్యమైనది

ఇంద్రకీలాద్రిపై సారె మహోత్సవం:

విజయవాడ కనకదుర్గమ్మకు ఏడాదిలో 4సార్లు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. చైత్రమాసంలో వసంత నవరాత్రోత్సవాలు, ఆషాఢంలో వారాహి ఉత్సవాలు, ఆశ్వయుజ మాసంలో దసరా శరన్నవరాత్రులు, మాఘమాసంలో శ్యామలా నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తారు. వీటిలో ఆషాఢంలో వచ్చే వారాహి నవరాత్రుల్లో రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు ఈ నెలమొత్తం అమ్మవారికి మొక్కుల రూపంలో సారెను సమర్పిస్తారు. కొందరు అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి సారె పెడితే, మరికొందరు తమ మొక్కులు చెల్లించుకునేందుకు ఇదే అనువైన కాలమని భావిస్తారు.

ఎలా ప్రారంభమైందంటే:

దుర్గమ్మకు సారెను సమర్పించటం వల్ల పంటలు బాగా పండుతాయనీ, ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని భక్తులు భావిస్తారు. ఈ నేపథ్యంలోనే విజయవాడ కనకదుర్గమ్మకు ఈ మాసంలో భక్తులు బృందాలుగా ఏర్పడి వస్త్రాలు, పూలు, పండ్లు, మిఠాయిలు, గాజులు, కొబ్బరికాయలు సమర్పిస్తారు. అయితే కొన్నేళ్ల క్రితం వరకూ భక్తులకు ఈ అవకాశం ఉండేది కాదు. కేవలం తిరుమల తిరుపతి దేవస్థానం, ద్వారకా తిరుమల, అన్నవరం, పెనుగంచిప్రోలు తదితర ఆలయాల నుంచి మాత్రమే దుర్గమ్మకు ఆషాఢం సారె వచ్చేది. తెలంగాణ నుంచి కూడా మహంకాళి దేవాలయాల కమిటీ తరఫున బంగారు బోనం సమర్పించేవారు. 2016లో ఆలయ ఈవో సూర్యకుమారి భక్తులకు కూడా అవకాశం కల్పించటంతో అప్పటి నుంచి భక్తులు సారెను సమర్పించటం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో రేపటి నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై మహోత్సవాన్ని ఆషాఢం సారె మహోత్సవం నిర్వహించనున్నారు.

శాకాంబరి దేవి ఉత్సవాలు ఎందుకు?:

దేవీభాగవతం, మార్కండేయ పురాణాల ప్రకారం కనకదుర్గ అవతారానికి పూర్వం అమ్మవారు శాకంబరిగానే అవతరించిందన డానికి ఓ కథ ప్రాచుర్యంలో ఉంది. ఒకప్పుడు భూలోకంలో వర్షాలు లేక పంటలు పండక అనావృష్టి సంభవించిందట. ప్రజల బాధలు చూడలేక ఋషులు జగన్మాతను ప్రార్థించినప్పుడు అమ్మవారు శతాక్షీదేవిగా అవతరించిందట. ఆ దేవి తన దేహం నుంచి శాకములను(కాయగూరల్ని) సృష్టించి ప్రజల ఆకలిని తీర్చడం వల్లే శాకంబరిగా పూజలందుకుందట. అందుకే దుర్గాదేవిని ఈ ఆషాఢంలో శాకంబరిగా కొలుస్తారని చెబుతుంటారు.ఇంద్రకీలాద్రిపై జులై 19 నుంచి 21 వరకు శాకాంబరి దేవి ఉత్సవాలు నిర్వహించనున్నారు. మూడురోజులపాటు ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో మొదటిరోజు ఆకుకూరలూ, రెండోరోజు కాయగూరలూ, మూడో రోజు వివిధ రకాల ఎండు ఫలాలతో ఆలయాన్ని, దుర్గమ్మను అలంకరిస్తారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**